

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలు, పరిష్కార అవగాహన కలిగి, జర్నలిజం పట్ల ఆసక్తి గల వారు ఈ క్రింది కేంద్రాల్లో "వార్తప్రభ" దినపత్రికకు స్టాఫర్లగా పనిచేయుటకు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.

✶ ఏలూరు ✶ గుంటూరు ✶ రాజమండ్రి
✶ తిరువూరు ✶ పామర్రు ✶ అవనిగడ్డ ✶ విజయవాడ తూర్పు

ఎడిటర్ : "వార్తప్రభ"
డోర్ నెం. 30-22-3/11, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన కొత్తవంతెన రోడ్డు, సీతారామపురం, విజయవాడ - 520004
సెల్ : 9347993188



సంపుటి : 23 | సంచిక : 86 | ది.7-6-2024 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.3/-


# తగ్గిన భారత ప్రధాని ప్రాభవం

● అధికారానికి కావాలి సాయం
● లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే ప్రదర్శనపై ● ప్రపంచ మీడియా నివేదన



**విజయవాడ, జూన్ 6 (వార్తాప్రభ) :** భారత్‌లో మంగళవారం వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై జాతీయ మీడియానే కాదు.. ప్రపంచ మీడియా కూడా దృష్టి సారించింది. ఈ ఎన్నికల్లో బీజేపీ, దాని కూటమికి చేదు ఫలితాలు వచ్చాయని పలు విదేశీయా సంస్థలు నివేదించాయి. పలు రకాల శీర్షికలతో కథనాలను, వార్తలను అందించాయి. ఇందులో 'ది వాషింగ్టన్ పోస్ట్', 'ది గార్డియన్', 'బీబీసీ' వంటి అంతర్జాతీయ వార్త సంస్థలు ఉన్నాయి.

**మోడీకి, ఆయన పార్టీకి పెద్ద ఎదురుదెబ్బ : ది వాషింగ్టన్ పోస్ట్**

అమెరికా డైలీ 'ది వాషింగ్టన్ పోస్ట్'.. భారత్‌లోని లోక్‌సభ ఎన్నికలు ప్రధాని మోడీకి, ఆయన పార్టీ (బీజేపీ)కి పెద్ద ఎదురుదెబ్బగా అభివర్ణించింది. ప్రధాని మోడీ నాయకత్వాన్ని ఊహించని తిరస్కరణగా ఓటర్లు నిర్ణయించారని పేర్కొన్నది. ఈ ఫలితాలు దశాబ్దకాలంగా అత్యంత ప్రబలమైన భారత రాజకీయ నాయకుడి అజేయత ప్రకాశాన్ని ప్రభావితం చేశాయని వివరించింది. ఇన్నేండ్ల తర్వాత తొలిసారి మోడీ బలహీనంగా కనిపించారని ది వాషింగ్టన్ పోస్ట్ రాసుకొచ్చింది.

**మెజారిటీ కోల్పోయిన మోడీ : ది గార్డియన్**

ఎన్నికల్లో బీజేపీకి విజయం ఏకపక్షమని వేసిన అంచనాలు నిజం కాలేదని బ్రిటీశ్ డైలీ ది గార్డియన్ పేర్కొన్నది. బలమైన ప్రధానికి, ఆయన హిందూ జాతీయవాద రాజకీయాలకు వ్యతిరేకంగా దేశంలోని అనేక ప్రాంతాల్లో ఎదురుదెబ్బలు తగిలినట్టు స్పష్టమైందని వివరించింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు మోడీకి 'ఊహించని దెబ్బ'గా ఎలా నిలిచాయో తన కథనంలో 'ది గార్డియన్' రాసుకొచ్చింది. అలాగే, ఎన్నికల ప్రచారాల్లో మత రాజకీయాలను తీసుకొచ్చి ఓట్లను పొందుదామని బీజేపీ భావించిందని వివరించింది. ప్రతిపక్ష ఇండియా కూటమి విజయాన్ని హైలెట్ చేసింది.

**తగ్గిన మెజారిటీతో మోడీ విజయం : బీబీసీ**

లోక్‌సభ ఎన్నికల్లో తక్కువ మెజారిటీతో ప్రధాని మోడీ విజయాన్ని సాధించారని బీబీసీ నివేదించింది. మోడీ పదేండ్ల పాలనకు ఈ ఎన్నికలు రెఫరెండం అని అంతా భావించారనీ, అయితే, ఎన్నికల ఫలితాలు మాత్రం ఎక్కువగా నిరుత్సాహపర్చాయని వివరించింది. ఆశించిన ఫలితాలు సాధించక పోవటంతో దేశవ్యాప్తంగా బీజేపీ కార్యాలయాలు 'విచారంగా, చీకటి'గా కనిపించాయని బీబీసీ రిపోర్టర్లు పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలు బీజేపీకి పోటీనిచ్చాయని బీబీసీ గుర్తించింది.


**అధికారం కోసం కావాలి సాయం : ది న్యూయార్క్ టైమ్స్**

ది న్యూయార్క్ టైమ్స్.. మోడీ తన ప్రాభవాన్ని కోల్పోయారని పేర్కొన్నది. ఈ ఎన్నికల్లో ఆయన అధికారంలో ఉండాలంటే ఇతర పార్టీల సాయం కావాల్సి ఉంటుందని నివేదించింది. ఈ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకత మోడీపై కనబడిందని వివరించింది.


# ఇక మీరు మారిన చంద్రబాబును చూస్తారు

ఎంపీలతో భేటీలో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

● చంద్రబాబు' మారరు అనే అపవాదు ఉంది.. ఇక అలా ఉండదు
● ఇకపై బ్యూరోక్రాట్స్ పాలన ఉండదన్న చంద్రబాబు
● తన కోసం ఐదేళ్లు నేతలు, కార్యకర్తలు ప్రాణాలిచ్చారన్న టీడీపీ అధినేత
● ఎంపీలు, ఎమ్మెల్యేలు అందరూ కలిసి పని చేయాలని సూచన



**గుంటూరు,జూన్ 6 (వార్తాప్రభ) :** 'చంద్రబాబు' మారరు అనే అపవాదు ఉంది... ఇక అలా ఉండదని వ్యాఖ్య ఇకపై బ్యూరోక్రాట్స్ పాలన ఉండదన్న చంద్రబాబు తన కోసం ఐదేళ్లు నేతలు, కార్యకర్తలు ప్రాణాలిచ్చారన్న టీడీపీ అధినేత ఎంపీలు, ఎమ్మెల్యేలు అందరూ కలిసి పని చేయాలని సూచన 'చంద్రబాబు మారరు అనే అపవాదు నాపై ఉంది... కానీ మీరు మారిన చంద్రబాబును చూస్తారు. ఇక అలా ఉండదు... మీరే ప్రత్యక్షంగా చూస్తార'ని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పార్టీ ఎంపీలతో జరిగిన భేటీలో టీడీపీ అధినేత కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై బ్యూరోక్రాట్స్ పాలన ఎంతమాత్రమూ ఉండదన్నారు. రాజకీయ పరిపాలన సాగుతుందని స్పష్టం చేశారు. ఎంపీలు అందరూ తరుచూ తనను వచ్చి కలవాలని సూచించారు. బిజీగా ఉన్నప్పటికీ మీతో మాట్లాడుతానని స్పష్టం చేశారు. తన కోసం ఈ ఐదేళ్లు నేతలు, కార్యకర్తలు ప్రాణాలు ఇచ్చారన్నారు. కత్తి మీద పెట్టినా జై టీడీపీ, జై చంద్రబాబు అన్నారని గుర్తు చేసుకున్నారు. అధికార పార్టీ ఒత్తిడికి ఎవరూ తలొగ్గలేదని పేర్కొన్నారు. ఇకపై ప్రతి అంశాన్ని వింటాను... నేనే స్వయంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు అందరూ కలిసి పని చేయాలని సూచించారు. అందరూ ఎవరి పరిధిలో వారు పని చేయాలన్నారు. ఈ అయిదేళ్లు నేతలు, కార్యకర్తలు పడిన ఇబ్బందులు తనకు మనోవేదన కలిగించాయని భావోద్వేగానికి లోనయ్యారు.



# పార్టీ పునర్ వైభవం సాధిస్తుంది

వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వైయస్.జగన్ మోహన్ రెడ్డి



**అమరావతి,జూన్ 6 (వార్తాప్రభ) :** వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వైయస్.జగన్ మోహన్ రెడ్డి ని క్యాంపు కార్యాలయంలో పార్టీనుంచి గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు ఎమ్మెల్సీలు, ఇటీవల ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు గురువారం కలిశారు. ప్రజలకు మంచి చేశాం, కచ్చితంగా పార్టీ పునర్ వైభవం సాధిస్తుందని నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబంలో జీవన ప్రమాణాలు పెంచడానికి వైయస్.జగన్ మోహన్ రెడ్డి చేసిన విశేష కృషి కచ్చితంగా ప్రజల మనసుల్లో నిలిచిపోతుందని నాయకులు పేర్కొన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం తదితర రంగాల్లో తీసుకొచ్చిన గణనీయమైన మార్పులు ప్రజల జీవితాలను మార్చేదిశగా గొప్ప అడుగులుగా నిలిచిపోతాయన్న నేతలు ఈవీఎం మేనేజ్‌మెంట్ అనుమానాలు, ఈసీ%-%కొంతమంది పోలీసు అధికారుల కుట్రల నేపథ్యంలో కూడా సీట్లు గణనీయంగా తగ్గిపోయిన కూడా 40శాతం ఓటింగ్ రావడం వెనుక ఐదేళ్ల పాటు జగన్ మోహన్ రెడ్డి చేసిన కార్యక్రమాలే నిదర్శనమని నేతలు పేర్కొన్నారు. గడచిన ఐదేళ్లలో అమలు చేసిన పథకాలు, చేసిన అభివృద్ధి ప్రజల కళ్లముందే ఉందని, ధైర్యంగా ప్రజల ముందుకు వెళ్తామన్నారు. గడచిన ఐదేళ్లు సుపరిపాలనకు ఒక గీటురాయిలా నిలిచిపోతుందని, కొన్ని రోజుల్లో రానున్న కొత్త ప్రభుత్వం ఇచ్చిన హామీలు, అమలుపై కచ్చితంగా ప్రజల దృష్టిఉంటుందని, ఈ ఐదేళ్ల పాలనతో కచ్చితంగా బేరీజు వేసుకుంటారన్నారు. మాట మీద నిలబడి, ఇచ్చిన హామీలను నెరవేర్చిన విశ్వసనీయ పార్టీగా వైయస్సార్‌కాంగ్రెస్ పార్టీకి ప్రజల మనసులో చోటుఉందని, పునర్ వైభవానికి ఇదే గట్టిపునాది అని నేతలు స్పష్టం చేశారు. ఎన్నికలు జరిగిన తీరుపై అనేక సందేహాలను వ్యక్తంచేసిన నేతలు పక్కా పార్టీ గ్రామాల్లో కూడా ఓట్లు రాకపోవడంపైనా అనుమానాలు వ్యక్తం చేశారు. ఈవీఎంల వ్యవహారంపై ఒక పరిశీలన చేయాల్సిన అవసరం ఉందని, మరోవైపు కూటమి ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో తీవ్ర అక్రమాలకు పాల్పడ్డారన్నారు. ఎన్నికల సంఘం కూటమి అనుకూల అధికారులు, పోలీసు అధికారుల మధ్య కుమ్మక్కు నడిచిందని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఉద్దేశ పూర్వకంగా అధికారులు భయభ్రాంతులకు గురిచేశారని, పోలింగ్ సమయంలో భయానక పరిస్థితులు సృష్టించారని అన్నారు.

**రాష్ట్రవ్యాప్తంగా దాడులు..** కొత్త ప్రభుత్వం ఏర్పాటు కాకముందే రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ దాడులపై పార్టీ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్మాదంతో స్వైరవిహారం చేస్తున్నారని, ఎక్కడికక్కడ దాడులకు దిగుతున్నారని, పార్టీ నాయకులు, కార్యకర్తల ప్రాణాలకు హాని తలపెట్టడమే కాకుండా ఆస్తుల విధ్వంసాలకు దిగుతున్నారన్నారు. పార్టీ శ్రేణులకు అండగా నిలవాలని నాయకులను వైయస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారు. వారికి తోడుగా నిలిచి భరోసా ఇవ్వాలని వైయస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారు. న్యాయపరంగా తీసుకోవాల్సిన వాటిపై పార్టీపరంగా చర్యలు తీసుకుంటున్నామని, గవర్నర్ కి కూడా పార్టీ తరపున ఫిర్యాదు చేస్తున్నామని వైయస్.జగన్ మోహన్ రెడ్డి తెలిపారు.



# చిరంజీవి ఇంట్లో పవన్ కళ్యాణ్ కు ఆత్మీయ స్వాగతం





**హైదరాబాద్, జూన్ 6 (వార్తాప్రభ) :** ఎన్నికల్లో ఘన విజయం సాధించి చిరంజీవి ఇంటికి వెళ్లిన జనసేనాని పవన్ కళ్యాణ్ కు మెగా ఫ్యామిలీ ఘన స్వాగతం పలికింది. బాబాయిని రామ్ చరణ్ సాదరంగా ఆహ్వానించగా సోదరీమణులు దిష్టి తీశారు. తల్లి అంజనా దేవీతో పాటు, చిరు దంపతుల కాళ్లు మొక్కి పవన్ ఆశీర్వాదాలు తీసుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పవన్ వెంట ఆయన భార్య అన్నా లెజినోవా తో పాటు కుమారుడు అకీరా ఉన్నారు.



# శాసన సభ్యుల జాబితాను గవర్నర్ కు అందించిన ముఖేష్ కుమార్ మీనా



**విజయవాడ,జూన్ 6 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికల్లో నూతనంగా శాసన సభ్యులుగా ఎన్నికైన జాబితాను గవర్నర్ కు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అందచేసారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా నేతృత్వంలో భారత ఎన్నికల సంఘం ప్రిన్సిఫల్ సెక్రటరీ అవినాష్ కుమార్, అదనపు సీఈవో లు పి. కోటేశ్వరరావు, ఎమ్.ఎన్. హరెంధిర ప్రసాద్, కేంద్ర ఎన్నికల సంఘం అండర్ సెక్రటరీ సంజయ్ కుమార్, జాయింట్ సీఈవో ఎ.వెంకటేశ్వరరావు, సెక్షన్ ఆఫీసర్ రవీంధర్ కుమార్ తదితరులు గురువారం రాజ్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ మాననీయ ఎస్. అబ్దుల్ నజీర్ ను కలిసి 2024 సార్వత్రిక ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన శాసన సభ్యులుగా జాబితాను అందజేశారు.

# రాష్ట్రంలో భయానక వాతావరణం

● గవర్నర్ జోక్యం చేసుకోవాలి: జగన్ మోహన్ రెడ్డి ట్వీట్

**గుంటూరు,జూన్ 6 (వార్తాప్రభ) :** కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని, రాష్ట్రంలో భయానక వాతావరణం ఏర్పడిందని వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. పోలీసు వ్యవస్థ నిస్తేజంగా మారిపోయిందని, గవర్నర్ జోక్యం చేసుకుని అరాచకాలు ఆపాలి అంటూ జగన్ కోరారు. ఈ మేరకు జగన్ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ప్రమాణ స్వీకారానికి ముందే ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేస్తున్నారంటూ జగన్ పేర్కొన్నారు. ఐదేళ్లుగా పటిష్టంగా ఉన్న శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని గవర్నర్ వెంటనే జోక్యం చేసుకుని అరాచకాలను అడ్డుకోవాలని, ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు, ప్రభుత్వ ఆస్తులకు రక్షణగా నిలవాలని విజ్ఞప్తిచేశారు. వైసీపీ కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ దాడులతో అత్యంత భయానక వాతావరణం నెలకొంది. ప్రభుత్వం ఏర్పాటుకాకముందే టీడీపీ మూకలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఎక్కడికక్కడ గ్రామ సచివాలయాలు, ఆర్బీకేల్లాంటి ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. వైయస్సార్‌సీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు రక్షణ లేకుండా పోయింది. అధికారపార్టీ ఒత్తిళ్లతో పోలీసు వ్యవస్థ నిస్తేజంగా మారిపోయింది. వెరసి ఐదేళ్లుగా పటిష్టంగా ఉన్న శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయి. గవర్నర్ వెంటనే జోక్యం చేసుకుని అరాచకాలను అడ్డుకోవాలని, ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు, ప్రభుత్వ ఆస్తులకు రక్షణగా నిలవాలని విజ్ఞప్తిచేస్తున్నాం. టీడీపీ దాడుల కారణంగా నష్టపోయిన ప్రతి కార్యకర్తకూ, సోషల్ మీడియా సైనికులకు తోడుగా ఉంటామని జగన్ పేర్కొన్నారు.


**ఉద్యోగ ప్రకటన**

**సెయింట్ జోసఫ్స్ ఎయిడెడ్ ప్రైమరీ స్కూల్**

పి. జూపూడి, ఇబ్రహీంపట్నం మండలం - 521 456. ఎన్‌టిఆర్ జిల్లా.
గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు (C.C. No. 6800 of 2023 in W.P. No. 4058 of 2023)
మరియు Rc. No. 7/A5/2024

కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారి గారి ఉత్తర్వుల ప్రకారం పై పాఠశాలలో ఈ క్రింద తెలుపబడిన ఎయిడెడ్ ఉద్యోగముల కొరకు విద్యార్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను తేది : 13/06/2024 సాయంత్రం 5 గంటల లోపల పాఠశాల కరస్పాండెంట్ గారికి నేరుగా గాని, పోస్టు ద్వారా అభ్యర్థి తమ విద్యార్హతలకు సంబంధించిన వివరములు, రెండు పాస్‌పోర్టు ఫొటోలు మరియు విద్యార్హత నకళ్లను గెజిటెడ్ అధికారిచే ధృవీకరించి దరఖాస్తుకు జత చేయవలెను.

| Name of the Post | No. of Vacancies | Roster Point | |
|---|---|---|---|
| SGT | 2 | R.P. No.1 OC General | TET Pass అభ్యర్థులకు ప్రాధాన్యత |
| | | R.P. No. 2 SC General | |

- కరస్పాండెంట్



**దేవాదాయ ధర్మాదాయ శాఖ**

కృష్ణా జిల్లా గూడూరు మండలం గూడూరు గ్రామములో వేంచేశియున్న **శ్రీ మాధవ స్వామి దేవస్థానమునకు** చెందిన భూములు గూడూరు మండలం రామానుజవత్తర్లపల్లి గ్రామంలో R.S. No. 45/1, 46/1, 84/1, 2 లో య. 11-34 సెంట్లు భూమి 3 సం.రాలు కౌలుకు ఇచ్చుటకు గాను ది. 13-6-2024 ఉదయం 10 గంటలకు రామానుజవత్తర్లపల్లి గ్రామంలో గ్రామ పంచాయితి ఆఫీసు వద్ద మచిలీపట్నం దేవాదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో **టెండర్-కం-బహిరంగ కౌలు వేలం పాట** నిర్వహించబడును. ఇతర వివరములు దేవస్థానము అధికారులను సంప్రదించి తెలుసుకొనవలెను.

ఇట్లు
**కలపటపు నవరంగ్ కిషన్**
**ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్**

గూడూరు
తేది. 6-6-2024


# ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు నిలుపుదల

● రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా



**అమరావతి, జూన్ 6 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలును నిలుపుదల చేస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ ముఖేష్ కుమార్ మీనా ఒక ప్రకటలో తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ ఏడాది మార్చి 16వ తేదీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుండి అమల్లోకి వచ్చిన ఈ ప్రవర్తన నియమావళి జూన్ 4న ఓట్ల లెక్కింపు ముగిసిన తదుపరి 48 గంటల వరకు అమల్లో ఉందన్నారు. ఎన్నికల్లో వెలువడిన ఫలితాలను బట్టి రాష్ట్రంలో 25 పీసీలకు మరియు 175 ఏసీలకు నూతనంగా ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఖరారు చేయడంతో రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ముగియడంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును నిలుపుదల చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలును నేటి సాయంత్రం నుండి నిలుపుదల చేసినట్లు జారీ చేసిన ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని ఆయన తెలిపారు.

## వార్తాప్రభ - పంచాంగం

**శుక్రవారము 7-6-2024**

శ్రీ క్రోధి నామ సంవత్సరం

ఉత్తరాయణం

జ్యేష్ఠ మాసం

శుక్ల పక్షము, గ్రీష్మ ఋతువు

**శుక్రవారము, జూన్ 7, 2024**

**రాహుకాలం** - 10:37 నుండి 12:15 వరకు

**యమగండం** - 15:32 నుండి 17:11 వరకు


**అమృత ఘడియలు** - 11:07 నుండి 12:41 వరకు

**దుర్ముహూర్తం** - 08:08 నుండి 09:00 వరకు

**తిథి** - పాడ్యమి 16:45 వరకు

**నక్షత్రం** - మృగశిర 19:42 వరకు

## వార్తాప్రభ - రాశిఫలాలు




ఈరోజు ఆరు గ్రహాల అరుదైన కలయిక జరగనుంది. అంతేకాదు శని జయంతి, వైశాఖ అమావాస్య వేళ మేషం, కన్యతో సహా ఈ రాశులకు విశేష లాభాలు రానున్నాయి. మిగిలిన రాశుల వారికి ఎలాంటి ఫలితాలు రానున్నాయంటే...

**మేష రాశి ఫలితాలు..**ఈ రాశి వారికి ఈరోజు ప్రాపంచిక సుఖాలు పెరుగుతాయి. ఈరోజు కొన్ని కొత్త పనుల పట్ల మీ ఆసక్తి పెరుగుతుంది. మీరు ఏదైనా పనిలో గోప్యత పాటించాలి. లేకపోతే సమస్యలు తలెత్తొచ్చు. వ్యక్తిగత పనులపై మీ ఆసక్తి పెరుగుతుంది.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు భాగస్వామ్యంతో పని చేయడానికి వాతావరణం అనుకూలంగా ఉంటుంది. సోదరుల మధ్య సోదరభావం బలంగా ఉంటుంది. మీరు భావోద్వేగ విషయాలపై నియంత్రణను కలిగి ఉంటారు.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు ఆత్మవిశ్వాసం పెరిగే అవకాశం ఉంది. మీరు కొత్త ఆస్తిని కొనుగోలు చేయొచ్చు. మీ కుటుంబంతో కలిసి పిక్నిక్‌లు మొదలైన వాటికి వెళ్లడానికి ప్లాన్ చేసుకోవచ్చు. మీ బంధువుల నుండి పూర్తి మద్దతు పొందుతారు.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులకు ఈరోజు చాలా మంచి ఫలితాలొస్తాయి. మీ కళాత్మక నైపుణ్యాలు కూడా మెరుగుపడతాయి. ఈరోజు మీ గౌరవాన్ని పెంచే రోజు. ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకుంటాయి.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా విషయాల్లో చాలా జాగ్రత్తగా ఉండాలి. మీరు వివేకంతో ముందుకు సాగితే అది మీకు మేలు చేస్తుంది. మీరు సాంప్రదాయ పనులలో బిజీగా ఉంటారు. కొన్ని పెట్టుబడి సంబంధిత విషయాలలో తక్కువ పురోగతి సాధిస్తారు.

**కన్య రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారిలో శ్రామికులకు ఈరోజు మంచి ఫలితాలు రానున్నాయి. కొన్ని పెద్ద లక్ష్యాలను సాధించిన తర్వాత సంతోషంగా ఉంటారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేయాలి. మీరు ఎటువంటి ప్రమాదకర పనిని చేయకూడదు.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు సమాజంలో గౌరవం, ప్రతిష్ట పెరుగుతాయి. ఉద్యోగులకు కార్యాలయంలో పనులన్నీ సకాలంలో పూర్తవుతాయి. మీరు వివిధ కార్యకలాపాలపై ఆసక్తిని కొనసాగించాలి. ఉద్యోగులు కార్యాలయంలో సానుకూల ఫలితాలను పొందుతారు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు ఆరోగ్య పరంగా కొంత బలహీనంగా ఉంటుంది. ఈ కారణంగా మీరు జాగ్రత్తగా ఉండాలి. మీ సహోద్యోగులను చాలా ఆలోచనాత్మకంగా విశ్వసించాలి. మీరు కొత్త మార్గంలో నడవడానికి అవకాశం లభిస్తుంది.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా ముఖ్యమైన రోజు. మీ దీర్ఘకాలిక ప్రణాళికలను ముందుకు తీసుకువెళతారు. మీ సోదరుల నుండి సహాయం పొందుతారు. కొన్ని సందర్భాల్లో మీరు సంకోచం లేకుండా కొనసాగుతారు. వ్యాపారంలో, మీ పనిని రేపటికి వాయిదా వేయకండి. లేకుంటే మీరు తరువాత సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా రంగాల్లో అనుకూల ఫలితాలొస్తాయి. మీ పాత ప్రణాళికలు కొన్ని ఊపందుకోవడం, భూమి, వాహనం, ఇల్లు మొదలైనవాటిని ఆలోచనాత్మకంగా కొనుగోలు చేయడం వల్ల మీరు సంతోషంగా ఉంటారు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా సంతోషంగా ఉంటుంది. ఇంటా, బయట ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడంలో మీరు విజయం సాధిస్తారు. మీరు ఏదో ఒక విషయంలో ఒత్తిడికి గురవుతారు. మీరు దాని నుండి బయటపడాల్సి ఉంటుంది.

# పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొకేతో అభినందనలు



**విసన్నపేట,జూన్ 6 (వార్తాప్రభ) :** విజయవాడ ఎంపీ కేశినేని శివ నాథ్( చిన్ని)కు ఫ్లవర్ బొకే ఇచ్చి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనుమోలు శివ బాజీ అభినందనలు తెలిపారు. విస్స న్నపేట గ్రామంలో రికార్డు స్థాయిలో ఓటు శాతం సాధించినందుకు ఎంపీ చిన్ని అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# నాణ్యతా ప్రమాణాల పై అవగాహన

● బి ఐ ఎస్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ యు. ఎస్. పి. యాదవ్




**విజయవాడ,జూన్ 6 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఆధ్వర్యంలో నాణ్యతా ప్రమాణాల పై అవగాహన కలిగించేందుకు పలు కార్యక్రమాలు చేపడుతోందని, అందులో భాగంగా విజయవాడ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ రాష్ట్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమాలు వివరాలను బి ఐ ఎస్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ యు. ఎస్. పి. యాదవ్ విలేకరులకు వివరించారు. ప్రతినెల ఆంధ్రప్రదేశ్ లో వివిధ రంగాల్లో ఉన్నటువంటి వారు నిత్యం ఉపయోగించే వస్తువుల నాణ్యతను వివరిస్తూ అవగాహన కార్యక్రమాలు ఇండియన్ స్టాండర్డ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు. అందులో భాగంగా మొదటిసారిగా క్వెస్ట్ ఆన్ ఇండియన్ స్టాండర్డ్స్ అనే ఆన్ లైన్ క్విజ్ కాంపిటేషన్ రాష్ట్రంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలు , ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చిందని, ఆ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే నాణ్యత పై అవగాహన కలిగి ఉండి మంచి సమాధానాలు ఆన్ లైన్ లో వివరించటం, పాల్గొన్న వారిలో ఆరుగురిని ఎంపిక చేయటం జరిగిందని ఎంపిక చేసిన వ్యక్తులకు ప్రైజ్ మనీ 5000, 3000, 2000, ముగ్గురు కి 1000 గా నిర్ణయిస్తూ పారితోషకాన్ని, సర్టిఫికెట్స్ ను అందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఏ.జె వినోద్ సీనియర్ డైరెక్టర్ విజయవాడ బ్రాంచ్ ఆర్.తిరుమల రావు జాయింట్ డైరెక్టర్, విజయవాడ బి.ఐ.ఎస్ బ్రాంచ్ నుండి భవన్నారాయణ, కృష్ణ వీర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నూతన ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి..

● మాజీ మంత్రి, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి కి విజ్ఞప్తి చేసిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు...



**గుంటూరు,జూన్ 6 (వార్తాప్రభ) :** ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నూతన ప్రభుత్వం కృషి చేయాలని ఏపీడబ్ల్యూజే ఉమ్మడి రాష్ట్రం మాజీ కార్యదర్శి నిమ్మ రాజు, చలపతిరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏకే మోహన్ రావు లు విజ్ఞప్తి చేశారు. సత్తెనపల్లి ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన కన్నా లక్ష్మీనారాయణ ను గుంటూరులోని ఆయన స్వగృహంలో గురువారం ఏపీడబ్ల్యూజే నాయకులు చలపతిరావు, మోహన్ రావు లు కలసి అభినందించారు. ఈ సందర్భంగా నిమ్మ రాజు చలపతిరావు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం నాటి ఆంధ్ర పత్రిక మూతపడిన సమయంలో ఏపీడబ్ల్యూజే నాయకులు కే శ్రీనివాసరెడ్డి, స్వర్గీయ అంబటి ఆంజనేయులు నాయకత్వంలో ఆంధ్ర పత్రిక లో పనిచేసే ఉద్యోగులు, కార్మికుల జీతభత్యాల బకాయిల కోసం పోరాటం చేశారని, అప్పట్లో కార్మిక శాఖ మంత్రిగా ఉన్న కన్నా లక్ష్మీనారాయణ యాజమాన్యాల తో మాట్లాడి ఉద్యోగులకు జీతభత్యాలు పూర్తిగా ఇప్పించారని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న కన్నా లక్ష్మీనారాయణ రానున్న ప్రభుత్వంలో తన వంతు సహాయ సహకారాలు అందించి జర్నలిస్టుల సమస్యల పరిష్కారంతోపాటు, సంక్షేమ కార్యక్రమాలను అమలు కృషి చేయాలని కోరారు. అనంతరం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని కలసి అభినందించిన చలపతిరావు, మోహన్ రావు లు మాచర్ల నియోజకవర్గంలో జర్నలిస్టులపై దాడులు చేసిన వారిపై విచారణ చేయించి చర్యలు చేపట్టాలని కోరారు. జర్నలిస్ట్ యూనియన్ నాయకుల విజ్ఞప్తులకు కన్నా లక్ష్మీనారాయణ, జూలకంటి బ్రహ్మానంద రెడ్డి లు సానుకూలంగా స్పందించారు. తమను అత్యధిక మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కన్నా లక్ష్మీనారాయణ, జూలకంటి బ్రహ్మారెడ్డిలు కృతజ్ఞతలు తెలియజేశారు. పల్నాడు జిల్లా అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామన్నారు. నియోజకవర్గాల్లో కార్యకర్తలు ఉద్రేకాలకు లోనై గొడవలకు వెళ్లవద్దని, పల్నాడు జిల్లా శాంతియుతంగా ఉండాలని కాంక్షిస్తున్నామని అన్నారు.

# చంద్రబాబు, లోకేష్ లను కలిసిన సత్యప్రభ





**ప్రత్తిపాడు,జూన్ 6 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యేగా విజయం సాధించిన వరుపుల సత్యప్రభ త్వరలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నారా చంద్రబాబు నాయుడుని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ ను ఉండవిల్లిలో వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ఈ సందర్భంగా రాజా ఆశయాలు నెరవేర్చడం కోసం అద్భుతంగా పని చేసారంటూ సత్య ప్రభ పోరాట స్ఫూర్తిని, పని తీరును అభినందించిన లోకేష్

# టిడిపి అధినేత చంద్రబాబు, లోకేష్ లకు శుభాకాంక్షలు తెలిపిన జ్యోతుల నవీన్



**కాకినాడ,జూన్ 6 (వార్తాప్రభ) :** 2024 సార్వత్రిక ఎన్నికల్లో చరిత్రలో నిలిచిపోయే విజయాన్ని అందుకున్న టిడిపి అధినేత చంద్రబాబుకు ఉండవల్లిలో చంద్రబాబు నివాసంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ జ్యోతుల నవీన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక చరిత్ర సృష్టించిన కూటమి విజయం చంద్రబాబు,పవన్ కళ్యాణ్ కష్టం ఎంతో ఉందని ఒక నియంతపై పోరాడి గెలిచిన వ్యక్తులని ఈ రాష్ట్ర ప్రజలందరూ చంద్రబాబు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటు ఎదురుచూస్తున్నారని నవీన్ తెలిపారు. అనంతరం తన తండ్రి జ్యోతుల నెహ్రూ విజయం కోసం కష్టపడి పనిచేసిన నవీన్ ను చంద్రబాబు అభినందించారు.

# పంతం నానాజీకి పుదుచ్చేరి సీఎం అభినందనలు..



**కాకినాడ,జూన్ 6 (వార్తాప్రభ) :** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించిన పంతం నానాజీని పుదుచ్చేరి సీఎం రంగస్వామి ప్రత్యేకంగా అభినందించారు. గురువారం యానంలో జరిగిన పుదుచ్చేరి ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు 61వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సీఎం రంగస్వామిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. నానాజీ మల్లాడి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# కనకదుర్గమ్మ చిత్ర పటాన్ని అందించిన వైభవ్ జ్యూయలరీ అధినేత



**విస్సన్నపేట,జూన్ 6 (వార్తాప్రభ) :** విజయవాడ పార్లమెంట్ ఎంపీ కేసినేని శివనాద్( చిన్ని) ని విస్సన్నపేట మండల ఆర్యవైశ్య ప్రముఖులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్సన్నపేట వైభవ్ జ్యూయాలరీ అధినేత కుక్కడపు వెంకట నాగేశ్వరరావు కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు చిత్రపటాన్ని ఆయనకు అందించారు. మండల ఆర్యవైశ్య ప్రముఖులు జూలూరి రాంబాబు కంభంపాటి బద్రీనాథ్ తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు.

# నారా లోకేష్ కు అభినందనలు తెలియజేసిన "ఆళ్ళ"



**హనుమాన్ జంక్షన్,జూన్ 6 (వార్తాప్రభ) :** ఈనెల నాలుగవ తేదీన జరిగిన ఎన్నికల కౌంటింగ్ లో రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపిల ఉమ్మడి కోటమి ఘనవిజయం సాధించి మంగళగిరి శాసనసభ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ 91 వేల భారీ మెజార్టీ సాధించిన నేపథ్యంలో ఈరోజు సాయంత్రం నారా లోకేష్ ను సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు కలిసి ప్రఖ్యాత హనుమాన్ జంక్షన్ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన స్వామి వారి శేష వస్త్రాన్ని ఆశీస్సులను అందజేసి పూల బొకె తో సత్కరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు నారా లోకేష్ తో మాట్లాడుతూ... గన్నవరం నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన బిజెపి కార్యకర్తల ఐక్యంగా కృషిచేసి కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావును 37,628 ఓట్ల భారీ మెజార్టీతో గెలిపించారని అట్లాగే బాపులపాడు రంగన్నగూడెం గ్రామంలో యువగళం కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలపై కేసులు పెట్టి వైసిపి వేధించినప్పటికీ రంగన్న గూడెం గ్రామపంచాయతీలో తెలుగుదేశం పార్టీకి 383 ఓట్ల భారీ అధ్యక్షత వచ్చినట్లు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయానికి విశేషంగా కృషిచేసిన ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావును నారా లోకేష్ భుజం తట్టి అభినందించారు.

# ఆత్మగౌరవం, విశ్వాసాన్ని జనరల్ క్విజ్ పెంపొందిస్తాయి

● గ్రంధాలయాలధికారి పి సంపత్ కుమార్



**విజయవాడ, జూన్ 6 (వార్తాప్రభ) :** చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం సత్య నారాయణ పురం నందు సమ్మర్ క్యాంప్ లో భాగంగా జూన్ 6,ఆదివారం పుస్తక పఠనం , నీతి కథలు చదివించి చెప్పించడమైనది. తదుపరి రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ టి. సుబ్బన్న గణితం లో శిక్షణ ఇవ్వడమైనది. తదుపరి విద్యార్థులకు జనరల్ క్విజ్, డాన్స్ పోటీలు నిర్వహించడమైనది. గంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ జనరల్ క్విజ్ వలన విద్యార్థులకు కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. జనరల్ క్విజ్ ఆత్మ గౌరవం మరియు విశ్వాసాన్ని పెంపొందిస్తాయని, విద్యార్థులు తమకు తాము సవాలు చేసుకొని విజయం సాధించి నపుడు వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. క్విజ్ గేములు ఒకే సమయంలో సరదాగా మరియు విద్యాపరంగా ఉంటాయని అన్నారు. అవి జ్ఞానాన్ని అందిస్తాయని, ప్రతి విద్యార్థి తరగతి పుస్తకాలతో పాటు క్విజ్ తదితర పోటీలలో కూడా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్, రిటైర్డ్ ఉద్యోగి కె. కనకదుర్గ దేవి గ్రంథాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొనడమైనది. పై పోటీలలో గెలుపొందిన విజేతలకు ది. 07-06-2024న, ముగింపు సభ రోజున, బహుమతులు మరియు ప్రశంశా పత్రాలు అందజేయబడునని తెలియ జేశారు.

# యువతకు ఆదర్శంగా నిలిచిన జనసేన సీనియర్ నాయకులు శేషపు మణికంఠ



**భీమవరం,జూన్ 6 (వార్తాప్రభ) :** పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం చినమిరం గ్రామంలో ఇమ్మానియేల్ చిన్నపిల్లల అనాధ ఆశ్రమం లో జనసేన సీనియర్ నాయకులు మణికంఠ పుట్టినరోజు పుట్టినరోజు సందర్భంగా తన వంతు సహాయం గా సోప్ బాక్సులు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు జనసేన నాయకులు శేషపు మణికంఠ మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని అనాధలకు తామే అన్ని అండగా ఉండి నిలుస్తామని తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేపట్టాలన్న ముఖ్య ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నామని, సేవే మార్గంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించారని వారికి అభినందనలు తెలుపుతూ తన పుట్టినరోజు సందర్భంగా ఎవరు లేని అనాధలకు ఈ దేశంలో ప్రతి ఒక్కరూ అండగా నిలిచి వారికి మేమున్నామంటూ భరోసా ఇవ్వాలని అన్నారు. ప్రతి ఒక్కరూ చిన మీరంలోని అనాధల ఆశ్రమానికి తమ వంతు కృషి చేయాలని కోరారు.

# పెడన నియోజవర్గంలో వైసిపి కొంప ముంచిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్




**పెడన,జూన్ 6 (వార్తాప్రభ) :** జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వైసీపీ కొంపముంచింది. కర్ణుడు చావుకు కారణాలు ఎన్నో అన్నట్టు.... వైసిపి ఓడిపోవడానికి మాత్రం పెడన నియోజకవర్గంలో అనేక కారణాల్లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రధానమైనదిగా చెప్పవచ్చు. ఈ నియోజకవర్గంలో ఓటింగ్ ప్రధానంగా రైతు వారీగా ఉంది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ విధానం వల్ల రైతులకు నష్టం జరుగుతుందని కూటమి నాయకులు చేసిన ప్రచారం సత్ఫలితాలను ఇచ్చింది. ఈ యాప్ ఇంకా మన రాష్ట్రంలో అమల్లోకి రాలేదు. అయినా సరే కూటమి ఈ అంశాన్ని ప్రజల్లోకి బాగా తీసుకు వెళ్లింది. ఈ యాక్టివ్ వల్ల రైతులకు లాభమా నష్టమా అనే అంశాన్ని ప్రస్తుతానికి పక్కన పెడితే ప్రతిపక్షాలకు మాత్రం ఆయుధంగా ఉపయోగపడింది. అలాగే పాస్ పుస్తకాల మీద జగన్మోహన్ రెడ్డి బొమ్మ అనే అంశం కూడా ప్రతిపక్షాలకు విష్ణుమూర్తి చేతిలో సుదర్శన చక్రం లాగా ఉపయోగపడింది. ఈ వివాదం ఒక్క పెడన నియోజకవర్గంలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా కూడా కూటమికి ఉపయోగపడింది అనే చెప్పాలి.

# టి.ఎన్.టి.యు. సి. ఆధ్వర్యంలో విజయోత్సవం





**విజయవాడ సెంట్రల్, జూన్ 6 (వార్తాప్రభ) :** రైల్వే స్టేషన్ గడియారం స్థంభం వద్ద, టి.ఎన్. టి.యు. సి. ఆధ్వర్యంలో సెంట్రల్ నియోజకవర్గం లో బోండా ఉమ మహేశ్వరరావుని, పార్లమెంటు సభ్యులుగా, కేశినేని శి వనాథ్,(చిన్ని) ని అత్యధిక మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా స్వీట్స్ పంచి, సంబరాలు జరుపు కోవడం జరిగింది., ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెంట్రల్ నియోజకవర్గ టి ఎన్ టి యు సి అధ్యక్షులు గరిమెళ్ల చిన్నా హాజరైనారు. ఈ కార్యక్రమంలో, టి ఎన్ టి యు సి నాయకులు దండూరి శ్రీనివాస్, కుంభ కనకరావు, తెల్లగొర్ల వెంకటేశ్వరావు, ఘంట ఉదయ భాస్కర్, కరణం సుబ్రమణ్యం, ముని అప్పలస్వామి, పాపిసెట్టీ శివయ్య, బాలాజి, ఫణి, అయినంపూడి సుబ్రమణ్యం, విజయ్, తదితర టి ఎన్ టి యు సి నాయకులు పాల్గొన్నారు

# చదువు జ్ఞానాన్ని... మొక్కలు ప్రాణాన్ని నిలబెడతాయి!!

- పర్యావరణం పరిరక్షించడం అందరి బాధ్యత
- మొక్కలు నాటుదాం భూమి తాపాన్ని తగ్గిద్దాం
- కన్నూరి లక్ష్మణ్ రావు, పిటిడబ్ల్యూఏ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)** చదువు జ్ఞానాన్ని... మొక్కలు ప్రాణాన్ని నిలబెడతాయి అని అన్నారు పిటిడబ్ల్యూఏ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కన్నూరి లక్ష్మణ్ రావు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు రావు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ..... పర్యావరణం పరిరక్షించడం అందరి బాధ్యత అని తెలిపారు. మొక్కలు నాటుదాం భూమి తాపాన్ని తగ్గిద్దాం అని సూచించారు. పుట్టిన చంటి పాపను ఎలా పరిరక్షిస్తూ పెద్ద చేస్తామో అలాగే నాటిన మొక్కను సైతం పరిరక్షిస్తూ వృక్షాలుగా మార్చి భావితరాలకు అందించాలి అని పిలుపునిచ్చారు.

# మోదీతోనే దేశ ప్రగతి సాధ్యం

- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ జిల్లా అధ్యక్షులు కేవి రంగాకిరణ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలో 8 పార్లమెంట్ స్థానాల్లో బీజేపీ విజయం అందరి సమిష్టి కృషి అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు కేవి రంగా కిరణ్ అన్నారు. ఔర్ ఎక్ బార్ మోదీ కా సర్కార్ అంటూ దేశవ్యాప్తంగా మళ్ళీ బీజేపీ సారధ్యంలో ఎన్డీయే అభ్యర్థులు విజయకేతనం ఎగరేయడంతో జిల్లా పార్టీ ఆఫీస్ నుండి బాబుక్యాంప్, విద్యానగర్, పోస్ట్ ఆఫీస్, బస్టాండ్, రైల్వే స్టేషన్, సూపర్ బజార్, బూడిదగడ్డ మీదుగా మెయిన్ ఆసుపత్రి వరకు భారీ విజయోత్సవ ర్యాలీ చేపట్టారు. ముందుగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఆయనకు నివాళులు అర్పించారు. ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడుతు పార్టీ అధిష్టానం రాష్ట్ర నాయకులపై పెట్టిన గురుతర బాధ్యతలను అందరూ సక్రమంగా నిర్వహించారని పేర్కొన్నారు. తెలంగాణలో 8 స్థానాల్లో విజయం సాధించడం వెనుక ప్రధాని నరేంద్ర మోడీ చరిష్మా అని రంగాకిరణ్ స్పష్టం చేశారు. తెలంగాణలో మోడీ గాలి వీచిందని అందుకే ఎప్పుడూ ఊహించని విధంగా అధికార పార్టీకి సమానంగా 8 పార్లమెంటు స్థానాల్లో బిజెపి విజయభేరి మోగించిందని తెలిపారు. దేశవ్యాప్తంగా కూటమి విజయం సాధించిందని, మళ్ళీ మోదీ మూడవసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయడం దేశానికి మంచి రాబోతుందనే సంకెతాలు ఇస్తుందన్నారు. బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన బాధ్యులకు, పార్టీ నాయకులకు, వివిధ శాఖల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం ప్రజా విజయమని ప్రజల్లోనే చైతన్యం పుట్టిందని స్వచ్ఛందంగా మోడీ ప్రధాని కావాలని ఓట్లు వేశారన్నారు. ఈ ర్యాలీలో అధికార ప్రతినిధి పోనిశెట్టి వెంకటేశ్వర్లు, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు గొడుగు శ్రీధర్ యాదవ్, మిత్రపక్ష టిడిపి నాయకులు కనుకుంట్ల కుమార్, జనసేన సాధిక్, బీజేవైఎం వంశీ, మైనారిటీ మోర్చా సలీమ్, ఎస్టీ మోర్చా సాయి కిరణ్, భారతీయ జనతా పార్టీ, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అత్యధిక మెజార్టీకి కారకులైన ప్రజలకు, బిజెపి నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు

-పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**కూకట్ పల్లి, జూన్ 6(వార్తాప్రభ):** పార్లమెంటు ఎన్నికలలో అత్యధిక మెజార్టీ సాధించిన సందర్భంగా గురువారం కొండాపూర్, మసీద్ బండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శేరి లింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ సమక్షంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర ,జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ గెలుపు కోసం కృషిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. నియోజక వర్గంలో ఎన్నో ఏళ్లుగా అధికారం కోసం ఎదురుచూస్తున్న బిజెపి పార్టీ కార్యకర్తల కోరిక తీరిందని తెలుపుతూ ఇకపై అనుక్షణం అభివృద్ధిపై దృష్టి సాధించి శేర్లింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కంకణం కట్టుకుంటా అన్నారు. చేవెళ్ల పార్లమెంటులో అత్యధిక మెజారిటీ శేర్లింగంపల్లి నియోజకవర్గం లో రావడం నియోజకవర్గ ఇన్చార్జ్ రవి కుమార్ యాదవ్ కి, మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ కి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులకు అధ్యక్షులకు మహిళా మోర్చా నాయకులకు యువ మోర్చా అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంటు సీటును గెలిపించుకోవడానికి శేర్లింగంపల్లి బిజెపి కార్యకర్తలు పడ్డ కృషి వినలేనిదని తెలుపుతూ రేపు జరగబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో కూడా అత్యధిక సీట్లు గెలుచుకోవాలని, దానికి అనుగుణంగా ఇప్పటి నుండే కష్టపడి పని చేస్తూ ప్రజా సమస్యలపై దృష్టి సాధిస్తామని, దానికి మీ మద్దతు,సహకారం శేరిలింగంపల్లి పై ఎప్పుడూ ఉండాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, నాయకులు, మహిళా మోర్చ, యువ మోర్చ, ఓ.బి. సి మోర్చ, మైనారిటీ మోర్చ,కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాషాయంతోనే దేశ ఉజ్వల భవిష్యత్తు!!

- మోడీకి అండగా నిలిచిన ప్రతి ఓటరుకు ధన్యవాదాలు
- కందుల సంధ్యారాణి, రామగుండం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)** కాషాయంతోనే దేశ ఉజ్వల భవిష్యత్తు అని నమ్మి మోడీకి అండగా నిలిచిన ప్రతి ఓటరుకు ధన్యవాదాలు తెలిపారు రామగుండం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి. ఈ మేరకు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజల సంపూర్ణ మద్దతు లభించిన నేపథ్యంలో బుధవారం సాయంత్రం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో విజయోత్సవ సంబరాలను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాణసంచా కాల్చి మిఠాయి పంచిపెట్టారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ..... అసెంబ్లీ ఎన్నికలలో 12 వేల ఓట్లు సాధించిన భారతీయ జనతా పార్టీ పార్లమెంటు ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి 50 వేల పైచిలుకు ఓట్లను సాధించి సత్తా చాటడం నిజంగా హర్షించదగిన విషయమని అన్నారు. తన కష్టానికి అండగా నిలిచిన నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలిపారు. గెలుపు సంబరాలలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సుపరిపాలనకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్!!

- అభయ హస్తానికి ఓట్లు వేసిన ఓటర్లకు కృతజ్ఞతలు
- వంశీకృష్ణ గెలుపు పెద్దపల్లి పార్లమెంట్ అభివృద్ధికి మలుపు
- మంథని వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)** సుపరిపాలనకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ అని కొనియాడారు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మంథని వెంకటేష్. ఈ మేరకు బుధవారం సింగరేణి ఆర్జీవన్ ఏరియా వర్క్ షాపులో పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపును స్వాగతిస్తూ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.... అభయ హస్తానికి ఓట్లు వేసిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. వంశీకృష్ణ గెలుపు పెద్దపల్లి పార్లమెంట్ అభివృద్ధికి మలుపు అని సంతోషం వ్యక్తం చేశారు. గెలుపు సంబరాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ శంకర్, రాజం, భూషణ్, తిరుపతి, శ్రీనివాస్, రవి, దొంత సాయన్న, చంద్రమోహన్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంతా నేనే అంటున్న ఉర్దూఘర్ ప్రయివేట్ గుమస్తా

- కమిటీ కి తెలియకుండా ఉర్దూఘర్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారం
- కమిషన్ కక్కుర్తి కోసం బయటవ్యక్తులకు టెంట్ హౌస్, డెకరేషన్ పనులు
- తాను చెప్పింది వినకుంటే అక్కడ ఫంక్షన్ కష్టమే...




**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం మున్సిపాలిటీలోని ఉర్దూఘర్ లో ఏదైనా శుభకార్యం జరుపుకోవాలంటే పేద ప్రజలకు ఇబ్బంది తప్పేలా లేవు. అసలు కమిటీకి సంబంధం లేని ఓ ప్రయివేట్ వ్యక్తి అతను... కానీ ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ కు సంబందించిన వ్యక్తిగత గుమస్తా కాబట్టి ఆయన చేస్తున్న ప్రతి పనిని మిగిలిన కమిటీ సభ్యులు పంటికింద కోపం దిగమింగుకుని ఓర్చుకుంటున్నారు...

**కమిషన్ ల కక్కుర్తి"** అంతా తాను చెప్పినట్టు నడుచుకోవాలన్నట్లు షాడో ఉర్దూఘర్ చైర్మన్ గా వ్యవహరిస్తు పాత కమిటీకి సంబందించిన కాంట్రాక్టర్ల వద్దే టెంట్ హౌస్, డెకరేషన్ ఆర్డర్ లు ఇవ్వాలని శుభాకార్యలకు వచ్చిన వారిని ప్రోత్సాహిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. గత ఉర్దూఘర్ పాలక కమిటీ బీఆర్ఎస్ పార్టీకి చెందినప్పటికి వారితో కమిషన్ మాట్లాడుకుని వారికి సంబందించిన టెంట్ హౌస్, డెకరేషన్ సామాగ్రిని ఉర్దూఘర్ లో ఉంచడం పట్ల పలువురు కమిటీ సభ్యులు ఆగ్రహంతో ఉన్నారు. ఉర్దూఘర్ కమిటీకి తెలియకుండా ఉర్దూఘర్ కార్యాలయంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తూ పైసా పెట్టుబడి లేకుండా ఉర్దూఘర్ ను రియల్ ఎస్టేట్ అడ్డగా మార్చిన ప్రయివేటు గుమస్తాపై పలువురు ముస్లిం పెద్దలు గుర్రుగా ఉన్నారు.

**"చెప్పింది వినకుంటే ఫంక్షన్ కష్టమే"** తాను చెప్పిన వారి వద్ద టెంట్ హౌస్, డెకరేషన్ సామాన్లు తీసుకోకుంటే ఆల్రెడీ బుకింగ్ లు ఉన్నాయంటూ మాట మారుస్తు వెయిటింగ్ లిస్ట్ లో ఉంచుతు ఇబ్బంది పెడుతున్నాడని ఆరోపణలు ఉన్నాయి. అసలు కమిటీకి సంబంధం లేకుండా షాడో ఉర్దూఘర్ చైర్మన్ గా వ్యవహరిస్తూ ప్రస్తుత కమిటీ సభ్యులకు కనీస విలువ ఇవ్వకుండా ఇష్టారాజ్యాంగంగా ప్రవర్తీస్తున్న వ్యక్తిని ఉర్దూఘర్ ప్రాంగణంలోకి రాకుండా చూసి ఉర్దూఘర్, షాదీఖానా పరువు నిలబెట్టాలని ముస్లిం పెద్దలు కోరుతున్నారు...

# రైతుల కు కావలసిన పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లాలో రైతులకు కావలసిన వివిధ పంట విత్తనాలు సాగు విస్తీర్ణం ఆధారంగా విత్తన పరిమాణం అంచనా వేసి సరిపడు విధంగా స్టాక్ అందులో పెట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రైతులకు కావలసిన పచ్చిరొట్ట విత్తనాలు 60 శాతం రాయితీపై అందజేయపడుతున్నాయని ఆమె తెలిపారు. వ్యవసాయ అధికారులు ఇచ్చే టోకెన్ల ద్వారా రైతులు పాక్స్ సెల్ పాయింట్ కి వెళ్లి జీలుగ విత్తనాలు పొందాలని తెలిపారు. చంద్రుగొండ మండలానికి 350 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు కేటాయించగా ఇప్పటివరకు 224.70 క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జీలుగ విత్తనాలు దేశంలో ఉత్తరాది రాష్ట్రాల నుంచి రావాల్సి ఉండుటవలన మనకు విత్తనాలు రావడానికి సమయం తీసుకుంటుంది అంతేగాని జీలుగ విత్తనాల కొరత ఏమాత్రం లేదు అని ఆమె తెలిపారు. రాయితీపై అందించే విత్తనాలు మొలక శాతం పరీక్షించిన తర్వాతే రైతులకు ఇవ్వడం జరుగుతుందని, ఈ క్రమంలో సమయాభావం వలన జీలుగ విత్తనాలు రైతులకు అందజేయడం లో సమయం పడుతుందనిఆమె తెలిపారు. చంద్రుగొండ మండలానికి అదనంగా కావలసిన 150 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు రవాణా లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

# విద్యార్థికి బీఆరెస్ నేత మనోహర్ రెడ్డి అభినందన

**వేములవాడ, జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లికి చెందిన ప్రభుత్వ న్యాయవాది గుడిసె సదానందం కుమారుడు గుడిసె జేమ్స్ నీట్ ఫలితాలలో ఎంబీబీఎస్ లో ప్రభుత్వ సీటు సాధించగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి గురువారం విద్యార్థి జేమ్స్ ను సన్మానించి, అభినందనలు తెలిపారు. వారి వెంట మ్యాకల శ్రీనివాస్, పర్శరాములు, మనోజ్ కుమార్, గ్రామంలో వివిధ కుల సంఘ పెద్దలు గుడిసె అనిల్, ఐత వెంకటేశం, కొప్పెర సంతోష్ రెడ్డి, కొమురయ్య, జనార్ధన్ రెడ్డి, సతీష్ రెడ్డి ,మూలే మునిందర్, మహేష్, పురుషోత్తం, వికుర్తి సాయి కుమార్, వీరేందర్, గుడిసె కుమార్జ్ బండ మహింధర్ తదితరులు ఉన్నారు

# ఆటోడ్రైవర్ లతో ట్రాఫిక్ ఎసై నరేష్ అవగాహన కార్యక్రమం




**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్, కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రహమాన్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఎస్సై కే నరేష్ ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం చేపట్టారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎసై నరేష్ తన సిబ్బందితో కలిసి గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్ లో ఆటో డ్రైవర్ లను ఉద్దేశించి ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ అవగాహణ కార్యక్రమాలే ప్రధానమని, ప్రతీ ఒక్కరు లైసెన్స్ తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాల నుండి దూరంగా ఉండాలని అన్నారు. ఆటో డ్రైవర్ లు సమాజానికి ఆదర్శంగా ఉండాలని, చట్టాలను గౌరవించి వాటిని పాటించి, నలుగురికి ఆదర్శంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పకుండా అనుసరించాలని పరిమితికి మించి ఆటోలో ప్యాసింజర్లను ఎక్కించుకోకూడదని, అతి వేగం అనేక అనర్దాలకు దారితీస్తుందని క్షుణ్ణంగా తెలిపారు. అందరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించే విధంగా చూడాలని, త్వరలో పాఠశాలలు, కాలేజిలు ప్రారంభమవనున్న నేపథ్యంలో అందరు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన, లైసెన్స్, బ్యాడ్జ్ కలిగి ఉండాలని తెలిపారు

# వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ని కలిసిన సాయిబాబా నగర్ కాలనీ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు.



**కూకట్ పల్లి, జూన్ 06 (వార్తాప్రభ):** కూకట్ పల్లి డివిజన్ సాయిబాబా నగర్ కాలనీ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ని గురువారం వివేకానందనగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. మల్కాజిగిరి పార్లమెంట్ లో ఈటల రాజేందర్ విజయం సాధించిన నేపథ్యంలో వడ్డేపల్లి రాజేశ్వర్ రావు కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా నగర్ కాలనీ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు శంకర్,కాశిరెడ్డి, ప్రదీప్, రమణారెడ్డి,చంద్ర శేఖర్,ప్రవీణ్, హరి,ఫణి, జనార్ధన్,చంద్రప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా ఘన విజయం పట్ల మేరీ మాతకు మొక్కు తీర్చుకొన్న56 వ,డివిజన్ తెదేపా నాయకులు



**విజయవాడ పశ్చిమ జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ మరియు ఎన్డీఏ విజయం సాధించినందుకు 56వ డివిజన్ మాజీ అధ్యక్షులు సందాక సురేష్ ,కార్యదర్శి పెద్దిన శ్యాంసుందర్ ఆధ్వర్యంలో రాజు మరియు అతని ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో గుణదల్లోని మేరీమాత గుడి వరకు గురువారం పాదయాత్రకు నిర్వహించారు. ఈ పాదయాత్రకు ముఖ్య అతిథిగా ఎమ్ ఎస్ బేగ్ హాజరై పాదయాత్రని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దనేకుల వెంకట సుబ్బారావు, మాజీ కార్పొరేటర్అల్లు వెంకట జయలక్ష్మి,లక్కు శాంతి,జిల్లా కార్యాలయ కార్యదర్శి సారెపల్లి రాధాకృష్ణ,మైనార్టీ అధికార ప్రతినిధి అబ్దుల్ సత్తార్, మరియు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# మానవసేవే మాధవ సేవ : కొత్త వెంకటేష్

**జూబ్లీహిల్స్ జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యా అనేది మన ప్రాథమిక హక్కు అని దానికి పేద గొప్ప అని తేడా లేకుండా భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అందులో భాగంగా ఏ డేట్ యాక్షన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు గత కొన్ని నెలలుగా సంగారెడ్డి జిల్లాలోని అన్నారం అనే గ్రామంలో ఇసుకబట్టిలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు విద్యాభ్యాసం అభ్యసిస్తున్నారు. అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కొంతమంది పిల్లలకు గురువారం సర్టిఫికెట్లు ప్రదానం చేయడం జరిగింది. అంతేకాకుండా ఇక్కడ విద్యార్థులకు చిన్న చిన్న వస్తువుల తయారీ కార్యక్రమాలు మట్టితో బొమ్మలు చేయడం, పెయింటింగ్స్ డ్రాయింగ్స్ ఇలా ఇంకా ఎన్నో కార్యక్రమాలు . స్వచ్ఛంద సేవా సంస్థ వారు నిర్వహిస్తున్నారు. అక్కడ పనిచేసే మహిళా కార్మికులకు ఆరోగ్యకరమైన పౌష్టికాహారాలు ఇంకా ఇతరత్రా అవసరాలు సమకూరుస్తూ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తుంది. అక్కడ లబ్ధి పొందిన కార్మికులందరూ స్వచ్ఛంద సేవా సంస్థ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూఎస్ కన్సల్టెంట్ అంబాసి హైదరాబాద్ నుండి అలెక్స్, పాల్గొని వారు మాట్లాడుతూ ఇక్కడ జరుగుతున్న సేవా కార్యక్రమాలతో అతను ఎంతగానో ఆకర్షితునయ్యా అని ఇంకా ముందు ఇలాంటివి ఎన్నో చేయాలని సంస్థ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి యూఎస్ కన్సల్టెంట్ అంబాసి హైదరాబాద్ నుండి అలెక్స్, ఇంక విజయ్, తెలంగాణ ఎడ్యుకేషన్ వాలంటరీస్ గణేష్, నేత్ర, తాపస్, పూర్ణ, నరేందర్ మరియు వాలంటీర్ రామ్ ప్రణయ్, రామ్మోహన్ పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## చంద్రబాబు కేబినెట్లో సీనియర్లకు నో చాన్స్?

ఏపీలో టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి చరిత్రాత్మక విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న సంగతి తెలిసిందే. టీడీపీ పోటీ చేసిన 144 స్థానాల్లో 135 స్థానాలను కైవసం చేసుకుని సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించింది. జనసేన 21 స్థానాలు, బీజేపీ 8 స్థానాలతో కలుపుకుంటే మొత్తం టీడీపీ కూటమి 164 స్థానాలతో రికార్డు స్థాయిలో విజయ దుందుభి మోగించింది. ఈ నేపథ్యంలోనే ఈ నెల 12న టీడీపీ అధినేత చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో, చంద్రబాబు క్యాబినెట్ లో ఎవరెవరికి మంత్రి పదవులు దక్కబోతున్నాయి అన్న విషయంపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే టీడీపీలోని సీనియర్ నేతలు మొదలు జూనియర్ నేతల వరకు అందరూ మంత్రి పదవి రేసులో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని చూస్తున్నారు. కేబినెట్ బెర్త్ కోసం ఇప్పటికే చంద్రబాబు, లోకేష్ లతో పలువురు నేతలు టచ్ లో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ఆల్రెడీ మంత్రివర్గంలో ఎవరికి చోటు కల్పించాలి అన్న విషయంపై చంద్రబాబు క్లారిటీగా ఉన్నారని, రఫ్ గా ఓ లిస్ట్ కూడా ప్రిపేర్ అయిందని టాక్ వస్తుంది. సీనియర్లకు చెక్ పెట్టి కొత్తవారికి మంత్రివర్గంలో అవకాశం ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీలోకి కొత్త రక్తాన్ని ఎక్కించాలని, లోకేష్ నేతృత్వంలో పనిచేసేలా మెజారిటీ సంఖ్యలో యువకులతో కూడిన మంత్రివర్గాన్ని చంద్రబాబు ఏర్పాటు చేయబోతున్నారని తెలుస్తోంది. విజన్ 2047 నినాదంతో ముందుకు పోతున్న చంద్రబాబు మరో రెండు దశాబ్దాల పాటు టిడిపిని గెలుపు బాటలో నడిపించే మంత్రివర్గ కూర్పు కోసం చూస్తున్నారని తెలుస్తోంది. ఈ ఊహాగానాలు నిజమైతే ఉత్తరాంధ్రలోనే మూడు ఉమ్మడి జిల్లాల్లో టీడీపీకి చెందిన సీనియర్ నేతలకు మంత్రివర్గంలో అవకాశం దక్కడం కష్టమని తెలుస్తుంది. ఉత్తరాంధ్ర నుంచి జనసేన కూడా నాలుగు స్థానాలను గెలుచుకున్న నేపథ్యంలో వారికి కూడా మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉందని తెలుస్తుంది. బొబ్బిలి నుంచి గెలిచిన బేబీ నాయనకు క్యాబినెట్లో బెర్త్ దక్కే ఛాన్సులు ఎక్కువగా ఉన్నాయని తెలుస్తుంది. ఇక, శ్రీకాకుళం నుంచి గౌతు శిరీషకు, ఆముదాలవలస నుంచి కూన రవికుమార్ కు మంత్రివర్గంలో చోటు దక్కుతుందని టాక్ వస్తోంది. పాయకరావుపేట నుంచి వంగలపూడి అనిత, గాజువాక నుంచి పల్లా శ్రీనివాసరావు వంటి కొత్త ముఖాలకు చంద్రబాబు క్యాబినెట్ లో చోటు దక్కబోతుందని తెలుస్తోంది.

## 11సిబిఐ కేసులు, 11 శాసనసభ్యులే జగన్మోహన్ రెడ్డికి మిగిలింది

### ■ టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎమ్. ఎస్. బేగ్



**విజయవాడ పశ్చిమ జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ నియోజకవర్గం వించిపేట లోని బేగ్ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీలకు తాము ఏదో మేలు చేశామని చెప్పి విర్రవీగిన జగన్మోహన్ రెడ్డికి మైనార్టీలు గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీలకు ఇచ్చినటువంటి ఏడు నియోజకవర్గాలకు గాను ఏడు నియోజకవర్గ మైనార్టీలను ప్రజలు ఓడించారని తెలుగుదేశం పార్టీ మీద ఉన్న అభిమానంతో మైనార్టీలకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఇచ్చిన మూడు సీట్లలో కూడా గెలుపొందారన్నారు. జగన్మోహన్ రెడ్డి ఏడు సీట్లు ఇచ్చామని గొప్పలు చెప్పుకున్నాడు కనీసం ఒక్క సీట్లో కూడా మైనార్టీని గెలిపించలేకపోయాడని అన్నారు . తమ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఇచ్చినటువంటి మూడు సీట్లలో కూడా విజయభేరి మోగించిన అభ్యర్థులకు వారిని గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఐదేళ్లలో ప్రతి రంగం, ప్రతి వ్యవస్థ, నాశనం చేసాడు అని దీనిపైన జనం తిరగబడ్డారని, దేశ విదేశాల నుంచి వచ్చి ఓటర్లు ఓటు వేశారని వేలకు వేల మెజారిటీలు వచ్చాయని కూటమికి 55 శాతానికి పైగా ఓట్లు వచ్చాయన్నారు. అయితే ఓటు వేసి ఊరుకోవడం కాదని, ప్రజలు నిత్యం మా తప్పులు చెబుతూ మమ్మల్ని మా ప్రభుత్వం నీ నడిపించాలని అన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో రెండు జిల్లాల ప్రజలు విసిగిత్తి పోయారు ముఖ్యంగా మంత్రులుగా చేసిన కొడాలి నాని పేరు వెల్లంపల్లి శ్రీనివాసరావు జోగి రమేష్ వంటి అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రతిపక్షం నేతలను తిట్టే పనులలో నిమగ్నమవ్వడం అనేది దాని చూసి ప్రజలు విసుగెత్తిపోయారని ఎమ్ ఎస్ బేగ్ అన్నారు. రాష్ట్రం మొత్తం అభివృద్ధి సంగతి దేవుడెరుగు ఎక్కడికక్కడ దోపిడీ విధ్వంశాలు, కక్ష సాధింపు రాజకీయాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. వారు చేసిన ఆగడాలతో విసుగెత్తిన పోయిన ప్రజలు వారి ఓటు తో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రెండు జిల్లాలలో అధికార పార్టీ అభ్యర్థులు తుడిచి పెట్టుకోవడం, ఒక ఎత్తు అయితే ప్రత్యర్థులకు రికార్డు స్థాయిల మెజారిటీలు రావడం ప్రజలలో గూడు కట్టుకున్న కసి ఓట్ల సునామీ రూపంలో పోటెత్తడం తో అధికార పార్టీ ఆనవాళ్లు లేకుండా పోయిందని విమర్శించారు. వైసిపి గులాకరాయిగిరి తిప్పింది, కోడి కత్తి 2.0 ఓట్లు కురిపిస్తుంది అనుకున్న డ్రామా కాస్త రివర్స్ అయిందని హేళన చేశారు. పశ్చిమ నియోజకవర్గం లోనీ ప్రజలు కూటమితోనే బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతుందని ప్రజలకు ప్రగాఢంగా విశ్వసించారన్నారు. యలమంచిలి సత్యనారాయణ సుజనాచౌదరి కి కులమతాలకు అతీతంగా కని విని ఎరుగని రీతిలో చారిత్రాత్మక విజయాన్ని ప్రజలు అందించారని అన్నారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులుగా కేశినేని చిన్ని ని రెండు లక్షల 87 వేల భారీ మెజారిటీతో గెలిపించి, వైకాపా ప్రభుత్వ వెన్నులో వణుకు పుట్టించిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సారిపల్లి రాధాకృష్ణ, బెవర సాయిసుధాకర్, పైలా సతీష్, సందక సురేష్, అబ్దుల్ సత్తార్, మోరబోయిన రాంబాబు, భోగవల్లి నాగబాబు, దేవరకొండ చక్రవర్తి, తమ్మిన శేఖర్, మక్కెన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్న రాక "మీ సేవ"లకు చల్లని న్యూస్



**విస్సన్నపేట జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ పరిపాలనలో మీసేవ కేంద్రాలు గ్రామ గ్రామాన సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో మూత పడిన సంగతి సర్వత్ర తెలిసిందే. కులం, ఆదాయం, నివాసం ,10 వన్ అడంగల్, వన్ బి, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తదితరాలను పొందేందుకు ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నిరంతర సేవలు అందిస్తూ ఉండే మీసేవ కేంద్రాలు సచివాలయాల ఏర్పాటుతో రోజువారీ ఉదయం నుండి సాయంత్రం వరకు బోనీలు కాని పరిస్థితి ఏర్పడటంతో మీసేవ కేంద్రాలను మూసి వేసుకొని కూలి పనులకు వెళ్లిన వారు కూడా ఉన్నారంటే ఎలాంటి అతిశయోక్తి లేదు. కూటమి గెలుపు సుదీర్ఘ కాల అనుభవం కలిగిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార ఉత్సవ మహోత్సవ వేడుకలు సమయానికే సచివాలయాలను నుండి మీసేవ కేంద్రాలను వేరు చేస్తున్నారన్న తీపి వార్త టిడిపి ప్రభుత్వంలో మీ సేవ కేంద్రాలకు పునర్జీవం కల్పించేందుకు శాఖ పరంగా ఇప్పటికే ఆదేశాలు అందాయి అన్న చల్లని కబురు మీసేవ కేంద్రాల కుటుంబ సభ్యులలో ఐదు సంవత్సరాల తర్వాత పండుగ వాతావరణం నెలకొన్నది అని సర్వత్ర అంటున్నారు. కూటమి అఖండ మెజారిటీ సాధించటంతో మీసేవ కుటుంబాల నెత్తిన పాలు పోశారని ప్రతి ఒక్కరూ రుణపడి ఉంటామంటున్నారు. విసన్నపేట మండలం మీసేవ కేంద్రాల సంఘం అధ్యక్షుడు ఆడెపు సర్వేశ్వరరావు కూటమి ప్రభుత్వానికి తిరువూరు నియోజకవర్గ పరిధిలో తిరువూరు సెంటిమెంట్ తో పాటు తిరువూరు నియోజకవర్గ గిన్నిస్ బుక్ రికార్డు అన్న చందంగా ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిచిన కొలికపూడి శ్రీనివాసరావుకు విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని (శివనాద్) చిన్నికి అభినందనలు పత్రికా ముఖంగా ఆయన తెలిపారు.

## సురేంద్రబాబుపై బురద చల్లే మాటలు మానుకోవాలి: టిడిపి నాయకులు



**కళ్యాణదుర్గం జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కళ్యాణదుర్గం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వైపి రమేష్, గోళ్ళ వెంకటేశులు ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఊసరవెల్లి ఉమామహేశ్వర నాయుడు నీవు మా ఎమ్మెల్యే సురేంద్రబాబు గురించి మాట్లాడే అర్హత నీకు లేదన్నారు. నీకు వైసిపి ఇన్ చార్జి కోసం కారు అద్దాలు పగలగొట్టుకొని టిడిపి నాయకుల పై తోయడం సమంజసం కాదన్నారు. నీకు ఇన్ చార్జి పదవి కావాలంటే ఇప్పిస్తామన్నారు.

## హితోక్తులు




మనశ్శాంతి దూరమగును
చింతిస్తే మేలు కాదు
శ్రమ లేక ఫలితం లేదు
అభివృద్ధి కానరాదు
పొదవరాదు వెన్నుపోటు
నమ్మకానికదేపోటుజి
మిత్ర ద్రోహం బహు చేటు
తెచ్చిపెట్టు గుండెపోటు
కల్పితాలు నీచగుణం
గౌరవించరోయి జనం
మంచితనం మూలధనం
జీవితాన ఘనం! ఘనం!
కలతలతో క్రుంగిపోకు
నెమ్మదికి దూరం కాకు
అహంకార మనసుతో
పాల వోలె పొంగిపోకు

**-గద్వాల సోమన్న**
9966414580

## నీట్‌లో ప్రతిభ చూపిన కేబీఎన్ ఫైన్ విద్యార్థులు

**విజయవాడ పశ్చిమ జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాకరపర్తి భావనారాయణ కళాశాల ఫైన్ విభాగం విద్యార్థులు ఇటీవల ప్రకటించిన నీట్ పరీక్షల్లో అద్భుతమైన ప్రతిభను చూపారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు తెలిపారు. నీట్




ఫలితాల్లో తమ విద్యార్థులు ఐదుగురుకు మెడికల్ సీట్లు సాధించే ర్యాంకులను పొందారని పేర్కొన్నారు. 97.6 శాతంతో శివాన్షిషా ఎంబీబీఎస్ సీటుకు, 493 మార్కులతో జీ భారతి. 440 మార్కులతో ఈ వెంకటేశ్వరరావులు బీడీఎన్ సీట్లను సాధించే అవకాశముందని పేర్కొన్నారు. అదేవిధంగా షేక్ ఆస్మా, ఎం సాయిస్రవంతిలు బీఏఎంఎస్‌లు సీట్లు సాధించే అవకాశముందని పేర్కొన్నారు. చాలా తక్కువ మంది విద్యార్థులతో తమ కళాశాల అద్భుతమైన మార్కులను తమ విద్యార్థులు సాధించారని తెలిపారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను కళాశా కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అభినందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీ నరేంద్రకుమార్, మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 16న సివిల్స్ ప్రిలిమ్స్‌కు పటిష్ట ఏర్పాట్లు

### ■ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**విజయవాడ పశ్చిమ జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ నెల 16న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నిర్వహించనున్న సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష–2024కు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. యూపీఎస్సీ ఈ నెల 16న దేశ వ్యాప్తంగా సివిల్స్ ప్రిలిమ్స్ నిర్వహించనున్న నేపథ్యంలో యూపీఎస్సీ అధికారులు.. పరీక్షా కేంద్రాలున్న జిల్లాల కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు క్యాంపు కార్యాలయం నుంచి హాజరయ్యారు. అత్యంత ప్రతిష్టాత్మక సివిల్స్ ప్రిలిమ్స్‌ను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై యూపీఎస్సీ అధికారులు మార్గనిర్దేశనం చేశారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ రాష్ట్రంలో విశాఖపట్నం, అనంతపురం, తిరుపతితో పాటు విజయవాడలో సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష జరగనుందని.. ఈ నేపథ్యంలో విజయవాడలో పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు పటిష్ట ప్రణాళికతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 16న ఉదయం 9.30 గం. నుంచి 11.30 గం. వరకు పేపర్–1, మధ్యాహ్నం 2.30 గం. నుంచి 4.30 గం. వరకు పేపర్–2 పరీక్ష జరగనుందని.. విజయవాడలో 25 కేంద్రాల్లో 11,112 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష నిర్వహణకు రూట్ అధికారులు, సూపర్‌వైజర్లు, స్ట్రాంగ్ రూమ్ భద్రతా సిబ్బంది తదితరులను నియమించినట్లు వెల్లడించారు. రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం, విద్యుత్, ఏపీఎస్ఆర్‌టీసీ, మునిసిపల్ తదితర శాఖల అధికారుల సమన్వయంతో పరీక్షను విజయవంతంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. వీసీకి డీఆర్‌వో వి.శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.

## చంద్రబాబును కలిసిన అల్లు శ్రీను, శ్రీరామ్ శీను



**కనిగిరి జూన్ 6 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణానికి చెందిన ప్రముఖ రియల్టర్లు అల్లు శ్రీనివాసులు, శ్రీరామ్ శ్రీనివాసులు టిడిపి జాతీయ అధ్యక్షులు, నారా చంద్రబాబు నాయుడు ను ఉండవల్లి లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో సైకో పాలన అంతమొందించడంలో చంద్రబాబు చేసిన ప్రసంగాలకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని, రాష్ట్రానికి అభివృద్ధిని పరుగులు పెట్టించే సత్తా ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని ప్రజలు విశ్వసించారని, ఈ రాష్ట్ర ప్రగతి, రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు తోనే సాధ్యమని ముక్తకంఠంతో ఐదు కోట్ల ప్రజలు ఎంతో నమ్మకంతో ఎదురుచూస్తున్నారని అల్లు శ్రీనివాసులు, శ్రీరామ్ శ్రీనివాసులు పేర్కొన్నారు.

## జూన్ 7 నుండి ఇగ్నో పరీక్షలు ప్రారంభం

**విజయవాడ పశ్చిమ జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) నిర్వహించే జూన్ 2024 టర్మ్ఎండ్ పరీక్షలు జూన్ 7, 2024 నుండి జులై 15, 2024 వరకు జరుగుతాయని ఇగ్నో ప్రాంతీయకేంద్రం సీనియర్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ డి. ఆర్. శర్మ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడ ప్రాంతీయకేంద్రం పరిధిలో 6 పరీక్షా కేంద్రాలను విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూల్,మరియు అనంతపురం లలో ఏర్పాటు చేశామన్నారు. అర్హులైన అభ్యర్థులందరికీ హాల్ టికెట్స్ ను ఇగ్నో వెబ్ సైట్ నందు అందుబాటులో ఉంచబడ్డాయని తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్స్ ని ఇగ్నో విశ్వవిద్యాలయపు వెబ్ సైట్ (www.ignou.ac.in) నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చన్నారు. ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించి అభ్యర్థులు తమతమ అధ్యయన కేంద్రాలను థియరీ పరీక్షల అనంతరం సంప్రదించాలని డాక్టర్ డి. ఆర్. శర్మ పేర్కొన్నారు. ఇతర వివరాలకు కొత్తపేటలోని హిందూ హైస్కూల్‌ప్రాంగణంలో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని స్వయంగా గాని లేదా 0866–2565253 ఫోన్ నెంబర్‌ద్వారా సంప్రతించవచ్చని తెలియజేశారు.

## నారా లోకేష్ ను కలిసిన కేశినేని శివనాథ్



**విజయవాడ పశ్చిమ జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మంగళగిరి ఎమ్మెల్యే గా భారీ మెజార్టీతో గెలిచిన నారా లోకేష్ ను విజయవాడ ఎంపిగా గెలిచిన కేశినేని శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, తిరువూరు టిడిపి నాయకులు శావల దేవదత్తు గురువారం మర్యాద పూర్వకంగా ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో కలిశారు. పూలబోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## తండ్రీ తనయులను మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న





**విజయవాడ పశ్చిమ జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగుదేశం జాతీయ పార్టీ అధ్యక్షులు అధినేత కాబోయే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని, గురువారం ఉదయం మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మర్యాద పూర్వకంగా కలిశారు. దేశ,రాష్ట్ర చరిత్రలో కనీ వినీ ఎరుగని మెజార్టీ తో తెదేపా అభ్యర్థులను గెలిపించిన ఘనతను సొంతం చేసుకున్న చంద్రబాబు నాయుడుని అభినందించారు. అలాగే ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే ఘన విజయం సాధించిన తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ బాబు ని కూడాఉండవల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఉత్తరాంధ్ర ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న లోకేష్ ని కూడా అభినందించారు.

## నటి హేమకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ



**బెంగుళూరు**, బెంగళూరు రేవ్ పార్టీలో డ్రగ్స్ తీసుకున్నారనే ఆరోపణలతో టాలీవుడ్ నటి హేమ అరెస్టైన సంగతి తెలిసిందే. అయితే హేమనువిచారించిన బెంగళూరు సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. ఆమెకున్యాయస్థానం 14 రోజులు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. దీంతో నటి హేమను బెంగళూరులోని పరప్పన్ అగ్రహారంలో ఉన్నసెంట్రల్ జైలుకు తరలించనున్నారు. రేవ్ పార్టీలో86 మంది డ్రగ్స్ తీసుకున్నట్టు తేలింది.




# ప్రభుత్వ మద్యం దుకాణం లో చోరీ!!!

**మచిలీపట్నం జూన్ 6 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం గురువారం ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఎటువంటి ఆవాంఛనీయ సంఘటన జరగకుండా ముందు జాగ్రత్త చర్యలో భాగంగా ప్రభుత్వ వైన్స్ దుకాణాలకు బార్లకు ఎక్సైస్ శాఖ అధికారులు జూన్ 3,4,5 వరుసగా మూడు రోజుల్లో సెలవు ప్రకటించి మూసివేశారు. గత మూడురోజుల నుండి మద్యం అమ్మకాలు లేక చాలా ఇబ్బందులు పడ్డారు మందు బాబులు. ఇదే అదును చూసుకొని ఒక దొంగ సామాస్ పక్క సందులో ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణం లో చోరికి పాల్పడ్డారు.సుమారు 34,034 రూపాయల ఖరీదు గల మద్యం బాటిల్స్ ను చోరీ చేశాడు అని వైన్ సూపర్వైజర్ ఆర్ పేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దొంగ మద్యం షాపుకు వెనక నుండి వచ్చి తలుపులు బద్దలు కొట్టి మద్యం దొంగతనం చేశారు రాజకీయ నాయకుల సిఫారసులు తో ప్రభుత్వం సొమ్ముతో నడుపుతున్న మద్యం షాపులకు భద్రత లేకపోవడం. సరైన రక్షణ లేని దుకాణాలను మద్యం షాపులుగా ఏర్పాటు చేయటం పై ఎక్సైజ్ శాఖ అధికారులను పలువురు విమర్శిస్తున్నారు. మద్యం దుకాణాల్లో ప్రభుత్వ సొమ్ముకు సరైన భద్రత లేదు అనడం లో సందేహమే లేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రభుత్వ మద్యం షాపులకు సెలవు దినములలో వైన్ షాప్ సిబ్బంది కాపలా ఉంటామని లిఖిత పూర్వకంగా రాసి ఇవ్వటం, కానీ సిబ్బంది కాపాల ఉండకపోవడమే కాక ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోకుండా కనీసం వాచ్మెన్ కూడా ఏర్పాటు చేయకపోవడం ఏంటి అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ సొమ్ముకు రక్షణ కరువైందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు ప్రజలు. ఏది ఏమైనా ప్రభుత్వ సొమ్ము దొంగలపాలు కాకుండా రికవరీ చేయాలని అధికారులను ప్రజలు వేడుకుంటున్నారు.

# ఎంపి కేశినేని శివనాథ్ ను కలిసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**విజయవాడ పశ్చిమ జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గురునానక్ కాలనీ లోని ఎన్టీఆర్ భవన్ లో గురువారం ఎంపి కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.విజయవాడ పార్లమెంట్ లో ఎంపి గా ఘనవిజయం సాధించిన సందర్భంగా పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యేగా గెలిచి వసంత కృష్ణప్రసాద్ కు కేశినేని శివనాథ్ అభినందనలు తెలిపారు. ఆ తర్వాత ఒకరినొకరు శాలువతో సత్కరించుకున్నారు. ఇక వసంత కృష్ణప్రసాద్ తో పాటు వచ్చిన ఆ నియోజకవర్గ పార్టీ నాయకులు కూడా కేశినేని శివనాథ్ కు శుభాకాంక్షలు చెప్పారు . పార్టీ గెలుపు కోసం కష్టపడినవారందరికీ కేశినేని శివనాథ్ కృతజ్ఞతలు తెలిపారు.

# కొట్టాల గ్రామంలో అంబరాన్నింటిని టిడిపి సంబరాలు




**చేజర్ల జూన్ 06 (వార్తాప్రభ)** తెలుగుదేశం జనసేన మరియు భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించిన సందర్భంగ అందులో భాగంగా ఆత్మకూరు నియోజకవర్గం శాసన సభ్యులు గా ఆనం రామనారాయణ రెడ్డి విజయం సాధించటం పట్ల చేజర్ల మండలం కొట్టాలు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ మాలకొండ స్వామికి తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు తమ మొక్కుగా 101 టెంకాయలతో మొక్కు తీర్చుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో అమ్మినేని వెంకటేశ్వర్లు నాయుడు మరియు గ్రామస్తులు తమ మొక్కులను చెల్లించుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినందుకు మాకు చాలా సంతోషంగా ఆనందంగా ఉందని పేదల భవిష్యత్తుకి మరోసారి రక్షణగా ఈ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆశిస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు తిరిగి అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి అవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.

# ముడా చైర్మన్ రాజీనామా!!!



**మచిలీపట్నం జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం గురువారం మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(మూడా)చైర్మన్ పదవికి బొర్రా వెంకట కనకదుర్గ నాగలక్ష్మీ రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని మూడా వైస్ చైర్మన్ కు అందజేశారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో వైసిపి పార్టీ ఓటమి చెందడంతో నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేసినట్లు నాగలక్ష్మీ తెలిపారు.

# ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీకి అభినందనలు!!!



**మచిలీపట్నం జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణా జిల్లాలో ఏ విధమైన వాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా సార్వత్రిక ఎన్నికలు,ఎన్నికల కౌంటింగ్ నిర్వహించిన జిల్లా కలెక్టరు కృష్ణాజిల్లా ఎస్పీకి జిల్లా ప్రజల తరఫున మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అభినందనలు తెలియజేశారు. గురువారం మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ ముందస్తు ప్రణాళికతో ఏ విధమైన అసంఘిక సంఘటనలు కి తావు లేకుండా అన్ని రాజకీయ పార్టీలను అప్రమత్తం చేస్తూ ఎన్నికల నిర్వహించడంలో కృష్ణా జిల్లా కలెక్టర్ ,కృష్ణా జిల్లా ఎస్పీ జిల్లా ప్రజల యొక్క అభిమానాన్ని పొందారని బాలాజీఅన్నారు. ఎన్నికల నిర్వహణలో సహకరించిన ఉపాధ్యాయులు,రెవెన్యూ సిబ్బంది,మున్సిపల్ పంచాయతీసిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ, పోలీస్, బ్యాంకు అధికారులు చక్కగా వారి సహకారం అందించి ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగబద్ధంగా ఎన్నికల నిర్వహించడంలో సహకరించడం జరిగిందని బాలాజీ అన్నారు.అన్ని రాజకియా పార్టీ నాయకులు ఎన్నికల సమయంలో గానీ కౌంటింగ్ సమయంలో గానీ, ఏ విధమైన వివాదాలకు తావు లేకుండా జిల్లా అధికారులకు సహకరించడం అభినందనీయమని అన్నారు.శాంతియుతంగా జరిగిన ఎన్నికలను వాతావరణంలోనే రాబోయే రోజులలో శాంతియుత వాతావరణాన్ని కృష్ణాజిల్లాలో కొనసాగే విధంగా అన్ని రాజకియా పార్టీలు సహకరించాలని బాలాజీ విజ్ఞప్తి చేశారు. ఏ విధమైన వ్యక్తిగత దూషణలకు పరస్పర దాడులకు తావు లేకుండా జిల్లా అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా పని చేయాలని బాలాజీ అన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీలకు సహకరించిన అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ ఆఫీసర్లకు సబ్ డివిజనల్ పోలీస్ అధికారులకు సర్కిల్ ఇన్స్పెక్టర్ నుండి కానిస్టేబుల్ హోంగార్డు వరకు చేసిన కృషి కి ప్రజలు అభినందన తెలియజేశారని బాలాజీ అన్నారు. ముఖ్యంగా ఈ ఎన్నికల ప్రక్రియలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పూర్తి సహాయ సహకారాలు అందించి శాంతియుతంగా ఎన్నికలు జరగడానికి సహకరించినందుకు వారికి కూడా బాలాజీ ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆరా మస్తాన్ ది కేవలం బెట్టింగ్ ల కోసం జగన్ అండ్ కో చేసిన ఫేక్ సర్వే.

- ప్రజల విసుగును ఎలా తీర్చుకొన్నారో రాష్ట్ర ప్రజల తీర్పే నిదర్శనం
- మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న



**విజయవాడ పశ్చిమ జూన్ 6 (వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజా వేదిక కూల్చిన దగ్గర నుంచి టీడీపీ పై పెట్రేగిపోయిన వైసీపీ నాయకులను వాళ్ళ నియోజకవర్గాలలో వాళ్ళ కార్యకర్తలే తరిమికొట్టారని చంద్రబాబు కుటుంబం పై తప్పుడు విమర్శలు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్నారు. గురువారం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.చంద్రబాబుని అసెంబ్లీలో వైఎస్ రాజశేఖరరెడ్డి ఫినిష్ చేస్తానని అన్నాడు. కానీ భగవంతుడు వైఎస్ ను లేకుండా చేశాడు.జగన్ కూడా చంద్రబాబు పై అనేక వ్యాఖ్యలు చేశాడు. కానీ ఇప్పుడు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా దేవుడు చేశాడు.చంద్రబాబు కుటుంబం రాష్ట్ర ప్రజల కోసం ఎప్పుడూ పోరాడుతూనే ఉంటుందని గుర్తు చేశారు. ఈరోజు కేంద్రంలో కూడా చంద్రబాబు కీ రోల్ పోషిస్తున్నాడు అంటే మాకు అంతకంటే ఆనందం లేదన్నారు.పవన్ ను మూడు పెళ్లిళ్లు అని విమర్శించాడు. కానీ ఇప్పుడు జగన్ కు రంకుమొగుడు అయి కూర్చున్నాడు. అదీ పవన్ కళ్యాణ్ అంటే. అన్నారు. జగన్, కేటీఆర్ ఇద్దరూ కలిసి పోటీ చేసినా లోకేష్ కు వచ్చిన మెజార్టీ రాలేదు. మంగళగిరి నియోజకవర్గంలో బీసీలంతా లోకేష్ కు బ్రహ్మరథం పట్టారు. జగన్ బిసి ల వ్యతిరేకి.జగన్ ఇక రాజకీయాలకు స్వస్తి చెప్పాల్సిందే. ఇంక జగన్ జీవితం జైలుకే అంటూ జోష్యం చెప్పారు.జగన్ మూడు జన్మలెత్తినా సరే తరగని శిక్షలు పడతాయన్నారు.కానీ చంద్రబాబు కుటుంబాన్ని విమర్శించిన ఈ కృష్ణా జిల్లాలో ఉన్న పిచ్చి కుక్కల్ని మాత్రం వదిలేది లేదు. త్వరలోనే సజ్జల రామకృష్ణరెడ్డి జైలుకు వెళ్తాడు. 2024 జూన్ 4 న తెలుగుదేశం పార్టీ 1 వచ్చింది. ఇప్పటి వరకూ ఉన్నది పార్ట్ 1. ఇంకో 45 సమవత్సరాలు టీడీపీ కి తిరుగు లేదన్నారు.

# వెంటనే బీసీ కుల జనగణన జరపాలి

- జాతీయ బీసీ చైతన్య సమితి జాతీయ అధ్యక్షులు బీసీ రమణ




**విజయవాడ జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగు రాష్ట్రాల్లో బీసీల సమగ్ర అభివృద్ధి కోసం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కొత్త ప్రభుత్వాలు వెంటనే బీసీ కుల జనగణన జరిపి బీసీల అభివృద్ధికి పాటుపడాలని జాతీయ బీసీ చైతన్య సమితి జాతీయ అధ్యక్షులు బీసీ రమణ అన్నారు. విజయవాడ సింగ్ నగర్ మధు డిఫెన్స్ అకాడమీ లో జరిగేన సమావేశంలో జాతీయ బీసీ చైతన్య సమితి జాతీయ అధ్యక్షులు బీసీ రమణ విలేకరులతో మాట్లాడుతూ జనాభాలో సగభాగం గల బీసీలు అభివృద్ధి చెందితేనే ఈ రాష్ట్రం ఈ దేశం అభివృద్ధి చెందుతుందని, వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ శాతాన్ని పెంచి ఏబిసిడి వర్గీకరణ చేసి ఎన్నికల జరపాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో కొత్తగా ఏర్పాటు అవుతున్న ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తూ, బీసీలకు రక్షణ చట్టాలు ఏర్పాటు చేయడం శుభపరిణామమని తెలిపారు. జాతీయ బీసీ చైతన్య సమితి జాతీయ కార్యదర్శిగా కోలా ఏడుకొండలు, రాష్ట్ర కార్యదర్శిగా గుంటూరు ఈశ్వరయ్య, విజయవాడ నగరం ప్రధాన కార్యదర్శిగా శివాజీ కి నియమాక పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బయ్య వెంకట నరసింహారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీల చైతన్యం కొరకు కృషి చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎలివేటి కృష్ణవేణి మాట్లాడుతూ మహిళా బిల్లులో బీసీ మహిళలకు ఉపకోటా కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు దుర్గారావు, బీసీ నాయకులు రమేష్, ఏపీ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరి, యువత, పాల్గొన్నారు.

# కేశినేని శివనాథ్ కార్యాలయానికి పోటెత్తిన జనశ్రేణి

## వేలాదిగా వచ్చిన కార్యకర్తలు, నాయకులు



**విజయవాడ జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి) :** భారీ మెజారిటీతో గెలిపించుకున్న కేశినేని శివనాథ్ (చిన్ని) ను కలిసేందుకు విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఎన్టీఆర్ భవన్ కు తరలి వచ్చారు. తమ అభిమాన నాయకుడు కేశినేని శివనాథ్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసేందుకు గురువారం పెద్ద సంఖ్యలో గురునానక్ కాలనీ లోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీభవన్ కు విచ్చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు నిర్విరామంగా ప్రజలు, కార్యకర్తలు, నాయకులు రావటం జరిగింది.దీంతో కేశినేని శివనాథ్ కార్యాలయంలో పండుగ సందడి వాతావరణం ఏర్పడింది. తనకి శుభాకాంక్షలు చెప్పటానికి వచ్చిన జనవాహినికి కృతజ్ఞతలు తెలిపి, పార్టీ గెలుపుకోసం కష్టపడి పనిచేసినందరికీ అభినందనలు తెలియజేశారు. అనంతరం వారితో కేశినేని శివనాథ్ ఫోటోలు దిగారు.

# ఘనంగా భూ పోరాట యోధుడు కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు జయంతి వేడుకలు

**విజయవాడ పశ్చిమ జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారత కమ్యూనిస్టుపార్టీ



అగ్రనేత భూ పోరాట యోధులు అమరజీవి కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు 110 వ జయంతి సందర్భంగా హనుమాన్ పేట దాసరి భవన్ లో సి.అర్ చిత్రపటానికి పూల మాల వేసిన నగర కార్యదర్శి కామ్రేడ్ జి.కోటేశ్వరరావు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం లో పార్టీ నాయకులు నార్ల వెంకటేశ్వరరావు. జమలయ్య, మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, కొట్టు రమణారావు, అప్పరబోతు రాము, తూనం వీరయ్య, సింగరాజు సాంబశివరావు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, ప్రజానాట్యమండలి నాయకులు ఆర్. పిచ్చయ్య, ఏఐవైఎఫ్ నగర నాయకులు లంకా గోవిందరాజులు, లంకే సాయి, ఎస్. మోహన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోటంరెడ్డి సోదరులు శభాష్

- 35 వేల మెజారిటీతో అద్భుత విజయం సాధించారు
- అభినందించిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్
- . పూలమాలతో సన్మానించి విజయ చిహ్నంగా కత్తిని బహుకరించిన కోటంరెడ్డి సోదరులు



**అమరావతి, జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి అద్భుత విజయం సాధించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆయన సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు ఉండవల్లిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో గురువారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నారా లోకేష్ ను పూలమాలతో సన్మానించి విజయ చిహ్నంగా కత్తిని బహుకరించారు.అనంతరం నారా లోకేష్ మాట్లాడుతూ కోటంరెడ్డి సోదరులను ప్రత్యేకంగా అభినందించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అద్భుత విజయం సాధించారని, హాట్రిక్ విజయం సాధించినందుకు అభినందనలు తెలియజేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

# ఎంపీ ఈటెల రాజేందర్ కు జనసేన నేత ముమ్మా రెడ్డి ప్రేమ్ కుమార్ అభినందన

**కూకట్ పల్లి, జూన్ 6 (వార్తా ప్రభ):**మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కు కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, జనసైనికులు,వీర మహిళలు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడిగా అఖండ మెజార్టీతో గెలిచిన ఈటెల రాజేందర్ తన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, కాకాని లక్ష్మణ్ రావు, డివిజన్ ప్రెసిడెంట్ కలిగినిడి ప్రసాద్, అడబాల షణ్ముఖ, ఎర్ర రఘు, మండలి అనిల్, ఆవుల రంగబాబు, పులగం సుబ్బు , విజయ్, యోగేష్ , సురేష్ మరియు వీర మహిళలు అడబాల లక్ష్మి , సత్య ఎర్ర, రాధిక , జానవి , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ వ్యాఖ్యలు పక్కన పెడితే.. గుడివాడ ఎమ్మెల్యే గా ఎన్నికైన వెనిగండ్ల



రాము గెలుపు కోసం గుండె పోటు వచ్చి చికిత్స పొందినా మంచం మీద పడుకోకుండా కుటుంబ సభ్యులు చెబుతున్నా వినకుండా మొదటి రోజు నుంచి మా అందరి బుర్రలు తినేసిన ఆత్మీయ సోదరుడు పల్లెబాట రాజా కల నెరవేరిన వేళ హృదయపూర్వక శుభాకాంక్షలు . ఎంత చాప కింద నీరులా వివిధ వర్గాలను సంవత్సర కాలంగా... రాము గారు గెలవాలి..మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి... ఆయన సేవలను మనం అభిలషణీయంగా వాడు కుందాం, ఆయనను గెలిపించుకోవాలి మన భావితరాలకోసం అంటూ పెళ్లి, పేరంటం, దినం, తద్దినం, వేడుక ఏదైనా గానీ గుడివాడ ఓటర్లు ఉంటే చాలు, ఫంక్షన్ పక్కన పెట్టి రాము గారి విశిష్టత బోధించే వాడు. మొదట్లో మేము అనుకోలా కానీ గుండె పోటు వచ్చి హాస్పిటల్లో అడ్మిట్ అయి చికిత్స పూర్తయిన తరువాత ఇంటిలో చూద్దామంటే... ఎక్కడా....రాము గారి ప్రచారంలో ఉన్నాడంటే...ఆశ్చర్యపోయాం..తన స్వార్థం కేవలం రాము గారి వల్ల బిసి పిల్లలకు ఉపాధి దొరకాలి...అది జరగాలంటే ఆయన్ను గెలిపించుకుని తీరాలి....కనుక బిసి లను వదలకుండా తిరిగిన పల్లెబాట రాజా కు హేట్సాఫ్.. అంత పిచ్చిగా పరుగులు తీశాడు.. మరో సోదరుడు డాక్టర్ వంగిపురపు నవీన్ అటు కాలేజీ...ఇటు ఇంటలెక్టవల్స్ తో మీటింగ్...రాము గారు.. రాము గారు.. తానా పూర్వాధ్యక్షులు చౌదరి తో కలిసి ప్రచారంలో సహకారం..దారం నరసింహారావు ఇంకా ఎందరో మిత్రులు..బిసి లను ఇంటింటా కలిసి రాము గారి కోసం అహర్నిశలు శ్రమించి గెలిపించారు. నన్ను బాగా ఆకర్షించింది యలవర్తి, రావి వెంకటేశ్వరరావు వంటి వారి కమిట్మెంట్. భేషజం లేకుండా రావి మోటార్ సైకిల్ మీద రాత్రి పగలు అనక తను చిత్తశుద్ధితో అలుపు లేకుండా ఒక విధంగా శక్తి అరువు తెచ్చుకుని తిరగడం రాము గారి గెలుపులో ప్రధాన పాత్ర. ఇంకా ఎందరో మిత్రులు అందరికి శుభాకాంక్షలు.

**ఇంతకీ రాము గారికి అభినందనలు**

**డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు**

## జగన్ బ్లండర్ మిస్టేక్..ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్



**అమరావతి జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్... 2022లో అసెంబ్లీలో వైసీపీ సభ్యులు మెజారిటీ బలంతో పాస్ చేసుకున్న ఈ చట్టం 2024లో తమ మెడకు చుట్టుకుంటుంది అని జగన్ అస్సలు ఊహించి ఉండరు. సరిగ్గా ఎన్నికల ముంగిట ఈ చట్టం పైలట్ ప్రాజెక్టు కింద అమలు చేసింది ఏపీ ప్రభుత్వం. కేంద్రం అన్ని రాష్ట్రాల్లోనూ ఈ చట్టాన్ని అమలు చేయాలని ఆదేశించిందని, అందుకు తాము మినహాయింపు కాదని వైసీపీ నేతలు సర్ది చెప్పుకునే ప్రయత్నం చేసినా ప్రజల్లోకి ఆ సందేశం వెళ్లడం ఆలస్యమైంది. ఈ లోపు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ ప్రజలకు టిడిపి చేరువైంది.జగన్ ఓటమిలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కూడా కీలక పాత్ర పోషించింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. గట్టిగా చెప్పాలంటే సార్వత్రిక ఎన్నికలకు ముందు ఏ రాష్ట్రం కూడా ఈ చట్టాన్ని పైలెట్ ప్రాజెక్టు లాగా అమలు చేయడం కాదు కదా... దాని ఊసే ఎత్తడానికి ఇష్టపడలేదు. ఎన్నికల్లో ఈ యాక్ట్ తమ పార్టీకి డ్యామేజీ చేస్తుందని బిజెపి పాలిత రాష్ట్రాలు కూడా ఆ యాక్ట్ ఊసెత్తలేదు. కానీ, ఏపీలో మాత్రం ఈ చట్టం ప్రజలకు మేలు చేస్తుంది అని, తమ పార్టీకి మైలేజీ ఇస్తుంది అని నమ్మిన జగన్ దానిని శ్రీకాకుళంలో పైలెట్ ప్రాజెక్టులాగా అమలు చేశారు.దీంతో, వివాదాస్పద స్థలాలు భూములు, పొలాలను జగన్ లాగేసుకుంటారని, అందుకే వైసిపికి ఓటు వేయొద్దని టిడిపి చేసిన ప్రచారం జనంలోకి బాగా దూసుకువెళ్ళింది. దాంతోపాటు, ఏపీలోని పట్టాదారు పాసు పుస్తకాలపై సీఎం జగన్ తన ఫోటో వేసుకోవడంతో ప్రజలు తమ పాసు పుస్తకాలపై జగన్ ఫోటో ఉండడం ఏమిటి అన్న అసంతృప్తికి గురయ్యారు. రేపు ఈ యాక్ట్ అమల్లోకి వస్తే నిజంగానే జగన్ తమ భూములు లాగేసుకుంటారని మెజారిటీ ప్రజలు భావించారు.ఈ యాక్ట్ ప్రకారం కేవలం తమకు జిరాక్స్ కాపీలు మాత్రమే ఇస్తారని, ఒరిజినల్ డాక్యుమెంట్లు ప్రభుత్వం దగ్గరే ఉంచుకుంటారు అన్న ప్రచారం కూడా జనాలను కలవరపాటుకు గురి చేసింది. అయితే, ఇందులో వాస్తవం, అవాస్తవం ఏమిటి అన్నది పక్కన పెడితే ఈ యాక్ట్ వల్ల జనం భూములు జగన్ జేబులోకి వెళ్తాయి అన్న ప్రచారం చేయడంలో టీడీపీ సక్సెస్ అయింది. వైసీపీ కళ్ళు తెరిచి టీడీపీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టేలోపే డ్యామేజ్ జరిగిపోయింది.వైసిపి ప్రభుత్వం నుంచి భారీగా లబ్ధి పొందిన లబ్ధిదారులతో పాటు తటస్థులు కూడా ఈ యాక్ట్ గురించి ఆలోచించడం మొదలుపెట్టారు. భూమి, పొలం, స్థలం అనేది ఒక ఎమోషన్ గా సెంటిమెంట్ గా భావించే తెలుగు ప్రజలు తమకు నష్టం జరుగుతుందనుకొని వైసీపీని ఓడించాలని ఫిక్స్ అయ్యారని ఫలితాలు నిరూపిస్తున్నాయి.

## కార్యకర్తల కృషి ఫలితం గానే మెదక్ లో రఘునందన్ రావు విజయం....

**సంగారెడ్డి, జూన్ 6 వార్తా ప్రభ ప్రతినిధి):**)కార్యకర్తల అందరి కృషి ఫలితంగానే మెదక్ పార్లమెంటు స్థానం నుంచి బిజెపి విజయం సాధించిందని జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు సంగారెడ్డి పట్టణంలో జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి,రాజేశ్వర దేశ్పాండే, మాట్లాడుతూ సంగారెడ్డి లోని పార్టీ ఆఫీసులో బిజెపి నాయకుల సమావేశం నిర్వహించిన రఘునందన్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సమావేశంలో మీడియా ఇన్చార్జి రాజు గౌడ్,జిల్లా ఉపాధ్యక్షుడు ముత్తిరెడ్డి, ప్రతాపరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు రాజశేఖర్ రెడ్డి, మాణిక్యరావు,ప్రజలు అధికార పార్టీని కాదని బిజెపికి వేసినట్లు చెప్పారు కేంద్రంలో మరోసారి పీఎం పీఠాన్ని అలంకరిస్తున్నారని ఆమె అన్నారు.

## ఎన్నికల నిర్వహణలో అధికారుల కృషి భేష్

■ సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు ■ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**విజయవాడ పశ్చిమ జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లాలో సాధారణ ఎన్నికలు–2024 ప్రక్రియ సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు గురువారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్పుండ్కర్, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్ తదితరులతో కలిసి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులతో సమావేశమయ్యారు. సీఈవో కార్యాలయానికి వివిధ ఫారాలతో అందించాల్సిన నివేదికలపై




సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ మే 13న పోలింగ్, జూన్ 4న ఓట్ల లెక్కింపు ప్రక్రియతో పాటు వీటి సన్నద్ధతా కార్యకలాపాల్లో రిటర్నింగ్ , సహాయ రిటర్నింగ్, ఇతర అధికారులు, సిబ్బంది ఎంతో అంకితభావం, నిబద్ధతతో వ్యవహరిస్తూ విధులు నిర్వర్తించారని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న జిల్లా ఎన్నికల పరిశీలకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన జిల్లా పోలీస్ అధికారులను, సిబ్బందిని ఆయన అభినందించారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిర్వహంచడంలో సహకరించిన రాజకీయ పక్షాల ప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా రూపకల్పన దగ్గరి నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రతి దశలో ఆయా అధికారులు, సిబ్బంది తమ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించారని కలెక్టర్ కొనియాడారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియతో పాటు ఈసీఐ నూతనంగా ప్రవేశపెట్టిన హోం ఓటింగ్ ప్రక్రియలో భాగస్వాములైన బృందాలకు అభినందనలు తెలియజేశారు. ఎన్నికల ప్రక్రియలో అన్ని విధాలా సహకరించిన జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది, జిల్లా అధికారులు, వివిధ విభాగాల నోడల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, స్క్వాడ్‌లు, సెక్టార్ అధికారులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, డ్రైవర్లు, పారిశుద్ధ్య సిబ్బంది, జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ అన్ని శాఖల అధికారులు, ఇతర ఎన్నికల అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులకు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

**కలెక్టర్‌ను సత్కరించిన సర్వోదయ ట్రస్ట్:**అత్యంత పారదర్శకతతో జవాబుదారీతనంతో ప్రజాస్వామ్య స్ఫూర్తితో విజయవంతంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావును సర్వోదయ ట్రస్ట్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఓటర్ల జాబితా రూపకల్పన దగ్గరి నుంచి ఫలితాల వెల్లడి వరకు ప్రతి దశలోనూ కలెక్టర్ డిల్లీరావు ప్రశంసాపూర్వక విధులు నిర్వహించినట్లు ఈ సందర్భంగా సర్వోదయ ట్రస్టు సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రతినిధులు మోతుర్కారి వెంకటేశ్వరరావు, వేమూరి బాబూరావు పేర్కొన్నారు.సమావేశంలో రిటర్నింగ్ అధికారులు బీహెచ్ భవానీ శంకర్, ఎ.రవీంద్రరావు, కె.మాధవి, జి.వెంకటేశ్వర్లు, ఇ.కిరణ్మయి తదితరులు ఉన్నారు.

## కూటమికి సారథ్యం వహించి విజయం సాధించిన చంద్రబాబు నాయుడు కి, పవన్ కళ్యాణ్ కి పురందరిశ్వరి కి శుభాకాంక్షలు.

■ పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే ఐనందుకు వారికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు
■ జనం కోసం జగన్ జగన్ కోసం జనం కచ్చితంగా జగన్ నిలబడతారు, మరల ప్రజల ఆశీర్వాదంతో అధికారం చేపడతారు ■ వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్



**విజయవాడ పశ్చిమ జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జనసేన పార్టీని విజయవాడలో పెంచి పోషించిన పోతిన వెంకట మహేష్ తాను పెంచిన పెద్ద మ్రాను ని తానే స్వయంగా కుంకిటేళ్లతో పీకేశారని ఆయన వర్గీయులు ఆరోపిస్తున్నా తరుణంలో కొంత విరామం తర్వాత ఆయన తన స్వరాన్ని సరచేసుకొన్నట్టున్నారు. గురువారం ఎన్డీయే విజయపై విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. అదే స్వరంతో వైసీపీ మళ్ళీ విజయం సాధించి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు.కేవలం 10 లక్షల ఓట్ల తేడాతో వైఎస్ఆర్సిపి పార్టీ 88 అసెంబ్లీ స్థానాలని కోల్పోయింది.10 లక్షల ఓట్లు వచ్చి ఉంటే వైఎస్ఆర్సిపి 100 సీట్లతో మరొకసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసేవారని ఆశాభావం వ్యక్తం చేశారు.వైఎస్ఆర్సిపి పార్టీ 5000 ఓట్ల తేడాతో 19 సీట్లు, 10000 ఓట్ల తేడాతో 28 సీట్లు, 15000 ఓట్ల తేడాతో 41 స్థానాలని అంటే 10 లక్షల ఓట్ల తేడాతో 88 స్థానాలని కోల్పోయిందని విశ్లేషణ ఇస్తున్నారు.ఈ 88 స్థానాలకి వచ్చిన 11 స్థానాలు కలుపుకుంటే 99 నుంచి 100 స్థానాలతో మరొకసారి అధికారంలోకి వచ్చేదనివైయస్ జగన్మోహన్ రెడ్డి పై కూటమి చేస్తున్న విషప్రచారంలో వాస్తవం లేదు .90 వేల పైచిలుకు మెజార్టీ వచ్చిన స్థానాలు కేవలం 3 మాత్రమే, 50 వేల నుంచి 80 వేల లోపు వచ్చిన మెజారిటీలు 27 స్థానాలు మాత్రమే అన్నారు. వైఎస్ఆర్సిపి అధికారం కోల్పోవడానికి ప్రధానంగా ఎలక్షన్ ఇంజనీరింగ్ చేయకపోవడం, నాయకులు మధ్య సమన్వయం లేకపోవడం మాత్రమే ఇలా జరిగిందన్నారు.కూటమి ఏమన్నా శాశ్వతమా అవసరాలను బట్టి ప్రాధాన్యతలను బట్టి కూటమిలు ఏర్పడతాయి 2014లో కలిసి పోటీ చేశారు. 2019 లో విడిపోయారు 2024 లో కలిశారు. 2029 లో కలిసుంటారని గ్యారెంటీ ఏమిటి? కూటమిపాలన ప్రజారంజకంగా ఉంటుందా లేక పెట్టుబడిదారులకు మాత్రమే అనుకూలంగా ఉంటుందో అనే విషయం అతి తొందర్లోనే ప్రజలకు చాలా తొందరగా అర్థం అవుతుందన్నారు.ప్రతికార పాలన ఉండదని మాట్లాడుతూనే గెలిచి 24 గంటలు కాకముందే ప్రతీకార దాడులు చేస్తున్నారు శాంతి భద్రతల సమస్యలు సృష్టిస్తున్నారు ఇంకా రాబోయే రోజుల్లో ఎన్ని అరాచకాలు చూడాల్సి వస్తుందో అని మహేష్ అనుమానం వ్యక్తం చేశారు.జగన్మోహన్ రెడ్డి పేద సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తున్నందుకే వారిపై కూటమి విషప్రచారం చేసింది ఆ ఉచ్చులో ప్రజలు పడ్డారేమో అని అనిపిస్తుంది. అభివృద్ధి అంటే ఆకాశాన్ని అంటే బిల్డింగులు రియల్ ఎస్టేట్ వ్యాపారం కాదన్న వాస్తవం ప్రజలకి అతి తొందర్లోనే తెలుస్తుంది జగన్మోహన్ రెడ్డి గారు పేద సామాన్య వర్గాల జీవన ప్రమాణాల పెంపు కోసం విప్లవాత్మకంగా తెచ్చిన పథకాల విలువ అర్థమవుతుందన్నారు.జగన్ విప్లవాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు ,అమ్మఒడి, ఇంగ్లీష్ మీడియం, చిన్న జిల్లాల ఏర్పాటు, వాలంటరీ వ్యవస్థ, సెంటు భూమి, అమరావతిలో ఇళ్ళ పట్టాలు కూటమి కొనసాగిస్తుందా లేక రద్దు చేస్తుందో చూద్దామనిపోతిన వెంకట మహేష్ విడుదల చేసిన ఓ ప్రకటన లో పేర్కొన్నారు.

## నిజమైన సంక్షేమం, అభివృద్ధికి ఓటేసిన ప్రజలు

### – ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్

**విజయవాడ రూరల్, జూన్ 6 (వార్తా ప్రభ ప్రతినిధి ):–** రాష్ట్రంలో, దేశంలో నిజమైన సంక్షేమం, అభివృద్ధికి ప్రజలు పట్టం గట్టారని ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ అన్నారు. గొల్లపూడిలోని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ నూతులపాటి బాలకోటేశ్వరరావు నివాసానికి గురువారం విచ్చేసిన ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో గత పదేళ్లలో అన్ని రంగాల్లో, అన్ని వర్గాల్లో వచ్చిన సమూలమైన మార్పులు, యువతకు లభించిన ఉద్యోగావకాశాలు, రైతులు, మహిళలకు అండగా నిలబడుతూ నరేంద్ర మోడీ




తీసుకొచ్చిన విప్లవాత్మక నిర్ణయాలు మూడోసారి బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని ప్రేరేపించాయన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి, కేంద్రంలో చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడితే గతి తప్పిన ఆర్థిక వ్యవస్థ గాడిన పడుతుందన్నారు. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ నూతులపాటి బాలకోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలు చూస్తుంటే ఆనందంగా ఉందన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి అగాధంలోకి నెట్టిన విషయం ప్రజలంతా గమనించారని, అందువల్లే ఎన్నికల ద్వారా ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. పేద ప్రజలు బాగుండాలని, యువతకు ఉద్యోగాలు రావాలని, ఆర్థిక పరిస్థితి బాగుండాలని ప్రజలంతా ఎన్డీయే కూటమికి పట్టం కట్టారన్నారు. ఏ ఆశలు, ఆశయాలతో ప్రజలు ఓట్లు వేశారో ఎన్డీయే కూటమి అన్నీ నెరవేరుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంగళగిరి ఎమ్మెల్యే నారాలోకేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి ఎం.ఎస్ బేగ్

**అమరావతి జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మంగళగిరి నుంచి భారీ మెజారిటీతో విజయం సాధించిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి పుష్పగుచ్చం అందించి ఎమ్ ఎస్ బేగ్ శుభాకాంక్షలు తెలిపారు. లోకేష్ బాబు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో జరిగినటువంటి తాజా ఎన్నికల్లో కూటమి అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి కి గెలుపుకీ చేసిన కృషి, నియోజకవర్గంలో ఎన్నికల రోజు జరిగినటువంటి పరిణామాల గురించి చర్చించడం జరిగింది.

## కంచనపల్లి గ్రామంలో విషాదం

### కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది ఉరేసుకొని మహిళా మృతి



**అడ్డగూడూరు: జూన్6 (వార్త ప్రభ)** అడ్డగూడూర్ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది ఉరివేసుకొని మహిళ మృతి చెందిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం కంచనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది బంధువులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారము కంచనపల్లి గ్రామానికి చెందిన చెడే పూజిత భర్త నరేష్ వయస్సు 27 సంవత్సరాలు, కుటుంబ కలహాలతో గొడవ పెట్టుకుని మనస్థాపంతో తన ఇంట్లో చీరతో ఉరి వేసుకొని చనిపోయినట్లుగా తెలిపారు. ఇట్టి విషయంపై తమ బంధువులు ఫిర్యాదు మేరకు అడ్డగూడూర్ ఎస్సై డి నాగరాజు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

## గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలను సజావుగా నిర్వహించాలి

### –తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



**హైదరాబాద్ : జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈ నెల 9న నిర్వహించనున్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల ఏర్పాట్ల పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి డా.బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో విత్తనాలు, ఎరువుల సరఫరా, మిషన్ భగీరథ, గ్రామాల్లో ఇంటింటి సర్వే, జిల్లాల్లో పాఠశాలలకు స్కూల్ యూనిఫాంల పంపిణీ తదితర అంశాలను కూడా సీఎస్ ప్రస్తావించారు. రాష్ట్రంలో గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి తెలిపారు. 31 జిల్లాల్లోని 897 పరీక్షా కేంద్రాల్లో జరగనున్న ఈ పరీక్షలకు 4.03 లక్షల మంది విద్యార్థులు హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు జిల్లా అదనపు కలెక్టర్లతో పాటు ఒక పోలీసు ఉన్నతాధికారిని కూడా నోడల్ ఆఫీసర్ గా నియమించినట్లు చెప్పారు. ప్రతి 20 కేంద్రాలకు ఒక రీజినల్ కోఆర్డనేటర్ను కూడా నియమించినట్లు తెలిపారు. బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇచ్చేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు ఏదైనా సమస్య తలెత్తితే తగిన సంఖ్యలో బయోమెట్రిక్ పరికరాలను కూడా అందుబాటులో ఉంచామన్నారు. జిల్లా కలెక్టర్లకు కూడా పరీక్షల ఏర్పాట్ల పై తగు ఆదేశాలు జారీ చేశామని, చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బందికి శిక్షణ కూడా పూర్తయిందని సి.ఎస్ తెలిపారు. గ్రూప్-1 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పరిస్థితిని నిశితంగా పరిశీలించేందుకు జిల్లావ్యాప్తంగా పోలీసు, ఇతర అధికారులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్లను ఆమె ఆదేశించారు.బ్లాక్ మార్కెటింగ్, విత్తనాల నిల్వలను అరికట్టడంలో సమర్థవంతమైన చర్యలు తీసుకున్నందుకు జిల్లాల కలెక్టర్లను సి.ఎస్ అభినందించారు, రాబోయే మూడు వారాల పాటు ఇదే నిఘా కొనసాగించాలని కోరారు. రాష్ట్రంలో సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. ప్యాక్ చేసిన విత్తనాలను కొనుగోలు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులు సీజన్ ముగిసే వరకు విత్తనాలు కొనుగోలు చేసిన బిల్లులను భద్ర పరుచుకునేలా చూడాలని తద్వారా అవసరమైతే నష్టపరిహారం క్లెయిమ్ చేసుకునేందుకు విలువుతుందని సి.ఎస్ సూచించారు. కేంద్ర గోడౌన్ల నుంచి మండల స్థాయి వరకు ఎరువుల తరలింపును పర్యవేక్షించి సక్రమంగా అందేలా చూడాలని కలెక్టర్లను సి.ఎస్ ఆదేశించారు. పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖలు సమన్వయంతో పనిచేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, దుకాణాల్లో నిల్వలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆమె కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఉందా లేదా అనే విషయాన్ని నిర్ణీత గడువులోగా సర్వే చేయాలని కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు. జూన్ 12వ తేదీన పాఠశాలలు ప్రారంభించే నాటికి ఒక జత స్కూల్ యూనిఫాం విద్యార్థులకు అందేలా చూడాలని కలెక్టర్లను ఆమె ఆదేశించారు.మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ దివ్య, టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్, ఇతర అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. డీజీపీ రవిగుప్తా, ఇతర పోలీసు అధికారులు పోలీస్ అకాడమీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# టీడీపీ విజయం చారిత్రాత్మకం

**144 స్థానాల్లో పోటీచేసి 135 స్థానాలను కైవసం చేసుకోవడం అసాధారణ విజయం. టీడీపీ చరిత్రలో ఇదొక అపూర్వ విజయం. సువర్ణాక్షరాలతో లిఖించ తగ్గ విజయం. ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ రాష్ట్రాన్ని నడిపించాల్సిన బాధ్యత చంద్రబాబు భుజ స్కందాలపై ఉంది. ఉమ్మడి 13 జిల్లాల్లో 8 జిల్లాలు పూర్తిగా క్లీన్ స్వీప్ చేసి కూటమి గెలుచుకోవడం అసాధారణ విషయం. అప్పుల కుప్పగా మారిన ఆంధ్ర ప్రదేశ్ ను గాడిలో పెట్టాల్సిన చంద్రబాబుకు 48,184 ఓట్ల మెజారిటీ రావడం కొంత అసంతృప్తినే మిగుల్చుతుంది. కారణం ఈ సారి ఆయన లక్ష మెజారిటీని ఆశించి వ్యూహ రచన చేసారు. 2019 లో 30,722 ఓట్లతో విజయం సాధించగా ఈసారి కనీసంలో కనీసం రెట్టింపు 60 వేలు దాటవలసి ఉండగా 48 వేల దగ్గర ఆగిపోవడం విచిత్రంగా ఉంది. ఎందుకంటే గతంలో ఓడిన వారు , కొత్తగా నిలబడిన వారు సైతం ఈసారి 25,30 వేల మెజారిటీలతో అనేక మంది గెలిచారు. అందులో లోకేష్ ఒకరు.**

**(యేమినేని వెంకటరమణ)**

**విజయవాడ,జూన్ 6 (వార్తాప్రభ) :** ఈయన ఏకంగా 91,500 ఓట్ల మెజారిటీతో విజయం సాధించడం అంటే సాధారణ విషయం కాదు. సాంప్రదాయంగా ఉన్న భూమి రాజధాని పేరున కోట్లకు పడగలెత్తినా , వై.సి.పి వస్తే ఇంకా కోట్లలో ధరలు పెరుగుతాయని అత్యాశకు పోయి మోసపోయిన రాజధాని రైతుల్లో , రాజధానిని చేజేతులా చేజార్చుకుని నాశనమయ్యామనే ఫీలింగ్ రాజధాని ఓటర్లలో ప్రస్ఫుటంగా కనిపించింది. అదే లోకేష్ ను విజయపథాన నిలిపింది. కాడర్ కు ఉత్సాహాన్నిచ్చింది. కొత్త ఇసుక విధానం తెచ్చి ధరలు పెంచి , తమ పొట్టలు కొట్టారని భవన కార్మికులు , మద్యం ధరలు 3,4 రేట్లు పెంచి అడ్డమైన బ్రాండులు తెచ్చి తమ ఆరోగ్యాలు పాడు జేశారని శ్రామికులు ఓట్లు కుమ్మరించారు. మా సొంత భూముల పట్టాదారు పాసు పుస్తకాల్లో ఫోటోలు వేసుకోవడమే కాక , ఇక కొత్తగా జరిగే భూ రిజిస్ట్రేషన్లలో వరిజినల్ దస్తావేజులు ఇవ్వమని తెలపడంతో ఎకరం , కుంటా , సెంటు ఉన్న సన్న , చిన్నకారు రైతుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి దోపిడీ చేయడమే కాక , ట్రూ అప్ చార్జీల పేరున అదనపు బాదుడుకు పూనుకోవడంతో వారిలో ఆవేశం కట్టలు తెంచుకుంది. బస్సు ఛార్జీల పెంపు, చెత్త మీద పన్ను , ఇంటి పన్నులు పెంపు, రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు తోటి జేబులు ఖాళీ అయ్యాయి. 2019 లో యువత వేలం వెర్రిగా వై.సి.పి కి ఓట్లను కుమ్మరించారు. అందరూ నిరుద్యోగులుగా మిగిలి పోయారు. 5 వేల రూ.ల వాలంటీర్ ఉద్యోగాలు తప్ప ఏ ఒక్క కొత్త ఉద్యోగమూ లేదు. ఇక అంగన్ వాడీలైతే రోడ్డెక్కారు. డ్వాక్రా సంఘాల నిధులకు చెదలు పట్టాయి. ఉద్యోగులైతే మింగలేకా , కక్కలేకా ఎవరికి చెప్పుకోవాలో తెలియక అల్లాడి పోయారు. ఇక ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయింది. ఎప్పుడు , ఎవరి ఆస్థి హరీ అంటుందో తెలియని పరిస్థితి. ఇలా ప్రతి రంగంలోనూ ఎవ్వరూ సంతృప్తిగా లేరు సరికదా , ప్రశ్నిస్తే జైలుకు పంపడమో, చావ బాదడమో నిత్య కృత్య మయ్యాయి. ఫ్యాక్షన్ రాజకీయాలు తెలియని కోస్తా , ఉత్తరాంధ్ర ప్రాంతాలు భయం గుప్పిట జీవించే పరిస్థితికి చేరువ అయ్యాయి. ఇక ఉపేక్షిస్తే ఇళ్ళూ , భూములు , చివరకు మాన – ప్రాణాలు కూడా హరిస్తారని , ఇదే సరైన సమయంగా భావించి ఓట్లను వై.సి.పి కి వ్యతిరేకంగా గుద్ది తమ కక్షను తీర్చుకున్నారు. శాసనసభ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ వచ్చిన స్థానం ఉత్తరాంధ్ర లోని గాజువాక. ఇక్కడి టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాస రావుకు 95,235 ఓట్ల మెజారిటీ దక్కింది. ద్వితీయ స్థానం అదే ప్రాంతం భీమిలి స్థానం నుండి ఎన్నికయిన టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాస రావు కు 92,401 ఓట్ల ఆదిఖ్యత రాగా , తృతీయ స్థానం మంగళగిరి నుండి ఎన్నికైన టీడీపీ అభ్యర్థి నారా లోకేష్ 91, 413 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. ఇక లోక్ సభ ఎన్నికల్లో వైజాక్ స్థానం నుండి 5,04,247 ఓట్ల ఆధిక్యతతో టీడీపీ అభ్యర్థి మార్గాని భరత్ మొదటి స్థానం దగ్గించుకోగా , రెండవ స్థానం గుంటూరు టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ 3,44,695 ఓట్ల ఆధిక్యత లభించగా , అమలాపురం నుండి టీడీపీ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ 3,42,196 ఓట్లతో తృతీయ స్థానాన్ని , శ్రీకాకుళం టీడీపీ అభ్యర్థి కె. రామ్మోహన్ నాయుడు 3,27,901 ఓట్లతో నాల్గవ స్థానం పొందారు. శాసనసభ ఎన్నికల్లో 100% సక్సెస్ రేటును సాధించింది జనసేన పార్టీ . 21 శాసనసభ , 2 లోక్ సభ స్థానాల్లో నిలబడి మొత్తం అన్ని స్థానాల్లో విజయం సాధించింది. బి.జె.పి 10 శాసనసభ స్థానాల్లో నిలబడి 8 స్థానాలను , 6 లోక్ సభ స్థానాల్లో నిలబడి 3 స్థానాలను దక్కించుకుంది. బి.జె.పి కి అన్ని లోక్ సభ స్థానాలు ఇవ్వడం ఒకింత ఆశ్చర్యాన్ని కలిగించింది. వ్యూహాత్మకంగా బి.జె.పి లోక్ సభ స్థానాల్లో కొన్నింట టి.డి.పి నిలబడి వుంటే కనీసం రెండు స్థానాలు అదనంగా టీడీపీ ఖాతాలోకి వచ్చేవి. 1983 ఎన్నికల్లో టీడీపీ కి 70 % స్థానాలు , 1985 లో 76 % , 1994 లో 85 % దక్కగా ఇప్పుడు 2024 లో 94 % స్థానాలు దక్కించుకుని టీడీపీ చరిత్రలోనే ఆల్ టైమ్ రికార్డుగా నిలిచింది. చంద్రబాబు పని అయ్యిపోయింది , ముసలి వయస్సు వచ్చేసింది , పార్టీని నడిపించలేదు , సరైన వారసులు లేరు , ఇక మేమే 30 సం.ల పాటు ఏలవచ్చు అనుకున్న దగాకోరు నాయకుల చెంప చెళ్ళు మనిపించాడు చంద్రబాబు. వయసు శరీరానికే కానీ , మనసుకు కాదు అనుకుని విసుగు – విరామం లేకుండా , అలుపెరుగని యోధునిలా పోరాడాడు చంద్రబాబు. ఒక విధంగా చెప్పాలంటే లైఫ్ అండ్ డెత్ లాగా తన ప్రయాణం సాగింది. గతంలో టి.డి.పి పొందిన ఓట్లకు , ఇప్పుడు లభించిన ఓట్లకు చాలా తేడా ఉంది. ఇప్పుడు ఏ వర్గం వారూ ఓటు బ్యాంకు రాజకీయం జోలికి పోలేదు. అన్ని వర్గాల ప్రజలు తమకు తోచిన విధంగా టి.డి.పి కి ఓట్లు వేశారు. అందువల్లే వందకు పైగా స్థానాల్లో ఇరవై వేలకు పైగా మెజారిటీలు లభించాయి. ఇది సామాన్య విషయం కాదు. వై.సి.పి పట్ల కసితో ఓట్లను కుమ్మరించారు. సానుభూతిని ఆవల విసిరేశారు. కులాన్ని చీదరించు కున్నారు. మతాన్ని మట్టు బెట్టారు. అంతా వై.సి.పి పీడ విరగడయితే చాలని అనుకున్నారు. అందుకే నిశ్శబ్ద విప్లవం ద్వారా తామనుకున్న పనిని నింపాదిగా పూర్తి చేశారు ఓటర్లు. మూడు రాజధానులు అని చెప్పి విశాఖను రాజధానిగా ప్రకటించి , పరిపాలన 2024 జూన్ 9 నుండి విశాఖలో 500 కోట్లతో నిర్మించిన భవనం నుండి పాలన మొదలు పెడతానని చెప్పినా, ఓటర్లు పట్టించుకోక కేవలం ఉత్తరాంధ్రలో రెండు స్థానాలు , ఒక లోక్ సభ స్థానం మాత్రమే అందించారు. ఇక కోస్తాంధ్రలో ప్రజల మధ్య చీలికలు తెచ్చేవిధంగా పేదలు – పెత్తందార్ల మధ్య పోటీ అని చెప్పినా రెండంటే రెండు సీట్లకే పరిమితం చేశారు. ఒక్క లోక్ సభ స్థానం కూడా పొందలేక పోయారు. సొంత ప్రాంతం రాయలసీమలో గుడ్డిలో మెల్లలా ఏడు శాసనసభ స్థానాలు, మూడు లోక్ సభ స్థానాలకు పరిమితమయ్యింది. ఒకే ఒక్కసారి అన్న సానుభూతి మాటకు 151 స్థానాలతో ఉత్తుంగ తరంగంలా ఎగసిపడ్డ వై.సి.పి చప్పున చల్లారి 11 స్థానాలకు , 4 ఎం.పి స్థానాలకు పరిమిత మయ్యింది. ఇక గెలిచిన నలుగురు ఎంపీ ల్లో ఎంతమంది మిగులుతారో చూడాలి. వారంతా బి.జె.పి లోకి చేరిపోవచ్చు. కాదు కాదు వై.సి.పి వారే బి.జె.పి లోకి పంపిస్తారు. కేసుల నుండి ఉపశమనం దక్కాలంటే కేంద్రం అండ వారికి తప్పనిసరి కదా. కావాలనే ఆ రోజు బి.జె.పి వారు కూటమి సీట్ల ఎంపికలో అలా ప్లాన్ చేసి వుండవచ్చు కూడా. ఒక్క శాతం ఓట్లు లేని బి.జె.పి కి ఇన్ని స్థానాలు బాబు ఎందుకు ఇస్తున్నాడో ఆ రోజు చాలా మందికి అర్థం కాలేదు. బి.జె.పి సరైన అభ్యర్థులను దింప కుండా ఓటమి చెందుతుంది. గెలిస్తే పరవాలేదు , ఓడినా బి.జె.పి కి వచ్చే నష్టం లేదు. కారణం వై.సి.పి వారు తమ దత్తపుత్రులే కదా ? ఇప్పుడు ఆ పని పూర్తి చేస్తారు , ఎలాగంటే వై.సి.పి ఎం.పి లు బి.జె.పి లో చేరిపోవచ్చు. షర్మిల గెలిచి ఉంటే మరో రకంగా ఉండేది. అసలు ఆమె నిలబడక పోయినా మరో రకంగా ఉండేది. నలుగురు ఎం.పి ల్లో మొత్తం ఫ్లేటు పిరాయించినా ఆశ్చర్యం లేదు. ఎందుకంటే కేంద్రంలో బి.జె.పి కి కూడా ఇప్పుడు ఎం.పి లు అవసరం. అలాగే 11 మంది శాసనసభ్యుల్లో ఎంత మంది టి.డి.పి , బి.జె.పి ల్లోకి చేరతారో చూడాలి. చంద్రబాబు చరిష్మా ఏ మాత్రం తగ్గలేదని ఈ విజయం నిరూపించింది. టి.డి.పి సొంతంగా 45.6 % , కూటమిగా 55 % ఓట్లు లభించాయి. కూటమికి , వై.సి.పి కి దాదాపు 54 లక్షల ఓట్ల తేడా వుంది. ఇప్పటికైనా అక్కడక్కడా చెదిరిన టీడీపీ కార్యకర్తలు , నాయకులు తిరిగి టీడీపీ గూటికి చేరుకుంటే పార్టీ పటిష్ఠ పరచుకోవచ్చు. ఒక్కసారి మాయలో పడిన ఆంధ్రా ఓటర్లు ఇప్పటి ఎన్నికల్లో తమ దిశను ఎలా మార్చుకున్నారో గుర్తెరిగి , చంద్రబాబు నాయకత్వం పట్ల ఇప్పటికైనా కొందరికి ఉన్న అపోహలను తొలగించుకుని మాతృ సంస్థలోకి చేరి, రాబోయే కాలంలో రాష్ట్ర , పార్టీ అభివృద్ధికి పునరంకితం కావాలి.

## రూ.1.66 లక్షలు పలికిన ఆంజనేయ స్వామి లడ్డు



**కృత్తివెన్ను,జూన్ 6 (వార్తాప్రభ) :** మండలంలో గల గాంధీనగర్ గ్రామంలో హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రతి సంవత్సరం ఆఖరి రోజున స్వామివారి లడ్డు ప్రసాదాన్ని వేలం పాట ద్వారా విక్రయించటం ఆనవాయితీ. ఈ సంవత్సరం జరిగిన స్వామివారి లడ్డు ప్రసాదం మునుపెన్నడూ లేని రీతిలో అత్యధిక ధరకు అమ్ముడు పోవటం గమనించదగ్గ విషయం. గత ఏడాది 81 వేలకు పలికిన స్వామివారి లడ్డు ప్రసాదం ఈ ఏడాది అంతకు రెట్టింపు ధర కు అమ్ముడు పోవటం గ్రామస్తులందరికీ, దేవాలయ కమిటీ వారికి ఈ విషయం హృదయానందాన్ని కలిగించింది. అత్యధిక ధరకు స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని వేలంపాట ద్వారా అదే గ్రామానికి చెందిన ప్రత్తి రామాంజనేయులు రూ.1.66 లక్షలకు దక్కించుకున్నారు. జిల్లాలో వేలంపాట ద్వారా అత్యధిక ధరకు అమ్ముడుపోయిన స్వామి వారి లడ్డు ప్రసాదంగా ఇది నిలిచిపోతుందని ఆలయ కమిటీ వారు అభిప్రాయపడ్డారు . వేలంపాట ద్వారా అత్యధిక ధరకు స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని కైవసం చేసుకున్న ప్రత్తి రామాంజనేయులు,అతని కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ వారు సత్కరించారు.

## వేదవ్యాసును కలిసిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**పెడన,జూన్ 6 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా పోటీ చేసి భారీ మెజార్టీతో గెలిచిన కాగిత కృష్ణ ప్రసాద్ గురువారం నాడు బూరగడ్డ వేదవ్యాసును మర్యాద పూర్వకంగా కలిశారు. బందరు లోని వ్యాస్ నివాసానికి వెళ్లి స్వయంగా కలసి ఆశీస్సులు తీసుకున్నారు. ఎన్నికల్లో తన విజయానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడినందుకు కూడా వీరిద్దరూ ఒకరినొకరు అభినందించుకున్నారు. వీరితోపాటు జడ్పిటిసి అర్జా వెంకట్ నగేష్ శలపాటి వీర ప్రసాద్ శీరం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ ను వేదవ్యాస్ శాలువాతో సత్కరించారు

## చోడిపల్లి ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ



**కాకినాడ,జూన్ 6 (వార్తాప్రభ) :** కాకినాడ సిటీ 10వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి చోడిపల్లి సతీష్ ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం జనసేన నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు. దుమ్ముల పేటలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ఉదయం ప్రారంభించిన ఈ విజయోత్సవ ర్యాలీ దుమ్ములపేట మొత్తం తిరిగి డైరీ ఫారం,కల్పనా సెంటర్ మీదుగా మెయిన్ రోడ్డు నుండి జగన్నాధపురం ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఇంటి వద్దకు చేరుకొని తీనుమారు డబ్బులు డిజే సౌండ్లతో డ్యాన్స్ లేస్తూ కొండబాబు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెరుగు రాజన్న, గంటా నూకరాజు,అనుసూరి శ్రీనివాస్, కొయ్యా తాతారావు, కొంద్ర దుర్గాప్రసాద్, సూరాడ అజయ్,చోడిపిల్లి ప్రేమానందం, చోడిపల్లి సత్యవతి,తిరిది ఎల్లమ్మ, చోడిపిల్లి కొండమ్మ,మల్లె నూకరాజు,గంట అమ్మోరియా, సురాడ సత్యం, తదితరు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాజీనామా



**విస్సన్నపేట,జూన్ 6 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ ముదిరాజ్ మహాసభ విసన్నపేట మండల అధ్యక్ష పదవికి తాను రాజీనామా ధ్రువీకరణ పత్రాన్ని రాష్ట్ర శాఖకు పంపినట్లు సానం నాగేంద్రరావు మీడియా సమావేశంలో చెప్పారు. అనారోగ్య కారణాల వలన సేవలు అందించలేక పోతున్నానని యువతకు అవకాశం ఇవ్వాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు

# కేంద్ర మంత్రి పదవులు ఎవరెవరికి?

- పాలమూరు జిల్లా ఫైర్ బ్రాండ్ "డీకే అరుణ"కు ఛాన్స్..?
- బీజేపీలో జోరుగా సాగుతున్న చర్చ
- 2-3 పదవులు దక్కే అవకాశం
- కిషన్‌రెడ్డికి ఈసారి కీలకశాఖ!
- ఇతరుల్లో బండి, డీకే అరుణ, ఈటల..?
- త్వరలోనే పార్టీకి రాష్ట్ర నూతన సారథి
- మంత్రి పదవి రాకుంటే ఈటలకు రాష్ట్ర అధ్యక్ష పదవి
- స్మృతి ఇరానీ లోటును భర్తీ చేయనున్న డీకే అరుణ..?





**హైదరాబాద్, జూన్ 6 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో బీజేపీ అనూహ్యంగా 8 ఎంపీ స్థానాలను గెలుచుకున్న నేపథ్యంలో కేంద్ర క్యాబినెట్‌లో ఎవరెవరికి బెర్త్ లభించనుంది? మోదీ తన క్యాబినెట్‌లో తెలంగాణ నుంచి ఎవరికి అవకాశం ఇవ్వబోతున్నారు? ఏపీలో టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి భారీ విజయం సాధించిన దృష్ట్యా, కేంద్ర క్యాబినెట్ కూర్పునకు సంబంధించి తెలంగాణ కోటాపై ఎలాంటి ప్రభావం పడనుంది? వంటి ప్రశ్నలపై రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది. మరోవైపు, దీనిపై రాష్ట్ర బీజేపీ వర్గాలు స్పందిస్తూ.. భవిష్యత్తులో తెలంగాణలో అధికారం కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పార్టీ అగ్రనాయకత్వం కేంద్ర క్యాబినెట్ పదవుల కేటాయింపు, రాష్ట్ర పార్టీ సారథ్య బాధ్యతలపై నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ 4 ఎంపీ సీట్లు గెలుచుకున్న విషయం తెలిసిందే. దీంతో కేంద్ర మంత్రివర్గంలో ఒక పదవి (కిషన్‌రెడ్డికి) లభించింది. ఈసారి 8 సీట్లు గెలుచుకున్నందున మంత్రి పదవులు కూడా రెట్టింపు అవుతాయని బీజేపీ నేతలు ఆశిస్తున్నారు. పార్టీ వర్గాల్లో జరుగుతున్న ప్రచారం ప్రకారం, ఒక క్యాబినెట్ మంత్రి పదవితో పాటు ఒకటి లేదా రెండు సహాయ మంత్రి పదవులు దక్కే అవకాశం ఉంది. మంత్రి పదవులకు సంబంధించి కిషన్‌రెడ్డి, బండి సంజయ్, డీకే అరుణ, ఈటల రాజేందర్ పేర్లు పరిశీలించవచ్చన్న అభిప్రాయాలున్నాయి. సికింద్రాబాద్ నుంచి వరుసగా రెండోసారి విజయం సాధించిన కిషన్‌రెడ్డికి ఈసారి కేంద్ర క్యాబినెట్‌లో కీలకశాఖ లభించవచ్చని తెలుస్తోంది. బండి సంజయ్, డీకే అరుణ, ఈటలల్లో ఒకరికి లేదా ఇద్దరికి పదవులు లభించవచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

**కేసీఆర్ మెజారిటీని అధిగమించిన బండి**

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న బండి సంజయ్, కరీంనగర్ నుంచి వరుసగా రెండోసారి గెలవడంతో పాటు క్రితంసారి కంటే ఈసారి మూడింతలు ఎక్కువ మెజారిటీ సాధించారు. అంతేగాక, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ ఉద్యమ సమయంలో కరీంనగర్ నుంచి పోటీ చేసి సాధించిన మెజారిటీని కూడా సంజయ్ అధిగమించారు. నాడు కేసీఆర్ 2 లక్షల మెజారిటీ సాధించగా బండి సంజయ్ 2,25,509తో గెలిచారు. పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలుగా ఉన్న డీకే అరుణ, అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థిని సమర్థంగా ఢీకొని ఉత్కంఠ పోరులో విజయం సాధించారు. మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నా, పలు మండలాల్లో బీజేపీ క్యాడర్ బలహీనంగా ఉన్నా.. వాటన్నింటినీ అధిగమించి డీకే అరుణ విజయ కేతనం ఎగురవేశారు. గత ఎన్నికల్లో 2 లక్షల ఓట్లు సాధించగా, తాజా ఎన్నికల్లో పోటాపోటీగా తలపడి 5 వేల పైచిలుకు మెజారిటీతో గెలిచారు. స్మృతి ఇరానీ లోటును భర్తీ చేయనున్న డీకే అరుణ అని అంటున్నారు. పాలమూరు జిల్లా ఫైర్ బ్రాండ్ గా పేరు సంపాదించిన జేజమ్మ అరుణకు తెలంగాణలో మహిళా కోట కింద ఆమెకు మంత్రి పదవి చాన్స్ వచ్చిందని అంటున్నారు. మరోవైపు, దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గమైన మల్కాజిగిరి నుంచి బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యుడు ఈటల రాజేందర్ 3 లక్షలకు పైగా మెజారిటీతో విజయం సాధించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో సుదీర్ఘకాలం మంత్రిగా కొనసాగిన అనుభవం ఆయనకు ఉంది. పార్టీ అగ్రనేతలు మోదీ, అమిత్‌షాలతో సాన్నిహిత్యం ఉంది.

**కొత్త సారథి నియామకం త్వరలో..** రాష్ట్ర బీజేపీ నూతన సారథి నియామకం త్వరలో ఉంటుందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

# రాగులని మొలకల్లా చేసుకుని తింటే ఈ బెనిఫిట్స్ మీ సొంతం..




రాగులు ఆరోగ్యానికి చాలా మంచివి. వీటిని మొలకల్లా చేసుకుని తింటే మరిన్ని లాభాలు అందుతాయి. అవేంటో తెలుసుకోండి. రాగులని ఫింగర్ మిల్లెట్స్ అని కూడా ఉన్నారు. ఇందులో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మిల్లెట్స్ని తీసుకుంటే రక్తంలో చక్కెరస్థాయిలు తగ్గించడం నుంచి బరువు తగ్గడం, గుండె ఆరోగ్యం వరకూ చాలా బెనిఫిట్స్ ఉన్నాయి. రాగులని మొలకెత్తించి తినడం వల్ల ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయి. ముఖ్యంగా, ఎముకలు, బ్రెయిన్ డెవలప్‌మెంట్‌లో కూడా హెల్ప్ చేస్తాయి. మొలకెత్తిన రాగులని తీసుకుంటే ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఎవరైనా మిల్లెట్స్‌ని ఆహారంగా తీసుకుంటే వారికి పోషకాలు లభిస్తాయి.







**మిల్లెట్స్‌లోని పోషకాలు..** మిల్లెట్స్‌లో ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇందులో ఫైబర్, కాల్షియం, కార్బోహైడ్రేట్స్, విటమిన్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ముఖ్యంగా ఎండాకాలంలో రాగులు తినడం మంచిది. వీటిలోని శీతలీకరణ గుణం వేసవి తాపాన్ని చల్లబరుస్తుంది. అలాగే ఇది షుగర్ ఉన్నవారికి బెస్ట్ ఫుడ్. దీని వల్ల రక్తంలో చక్కెరని కంట్రోల్ చేయడం సాధ్యమవుతుంది.

**బ్లడ్ షుగర్ లెవల్స్..** షుగర్ ఉన్నవారికి రాగుల మొలకలు ఓ వం–మనం చెప్పొచ్చు. ఇందులో పాలిఫెనాల్స్, డైటరీ ఫైబర్ కంటెంట్ ఉంటుంది. కాబట్టి, ఇది షుగర్ లెవల్స్ని కంట్రోల్ చేయడంలో మరింత ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. రాగుల్లోని పీచు రక్తంలో చక్కెర శోషణని నెమ్మదిస్తుంది. దీంతో చక్కెర స్థాయిలు కంట్రోల్ అవుతాయి. కాబట్టి, కచ్చితంగా షుగర్ ఉన్నవారు రాగి మొలకల్ని తింటే షుగర్ కంట్రోల్ అవుతుంది.

**బరువు తగ్గడం..** మొలకెత్తిన రాగుల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది వెయిట్‌లాస్‌కి మేలు చేస్తుంది. ఈ మొలకలు తీసుకోవడం వల్ల కడుపు నిండుగా ఉంటుంది. దీంతో కేలరీలని తగ్గిస్తాం. అతిగా తినరు. దీంతో బరువు తగ్గుతారు. పోషకాలు కూడా శరీరానికి అందుతాయి.

**రక్తహీనత దూరం..** మొలకెత్తిన రాగుల్ని తీసుకుంటే రక్తహీనత సమస్య దూరమవుతుంది. రాగుల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సాయపడుతుంది. మిల్లెట్స్‌ని ఆహారంలో చేర్చుకోవచ్చు. రక్త ప్రసరణ పెరుగుతుంది. దీంతో పాటు ఐరెన్ లెవల్స్ పెరిగి రక్తహీనత దూరమవుతుంది. ఇది మీ బాడీని హెల్దీగా, శక్తివంతంగా చేస్తుంది.

**కొలెస్ట్రాల్ తగ్గడం..** హై కొలెస్ట్రాల్ స్థాయిలను కంట్రోల్ చేయడంలో స్ప్రౌటెడ్ మిల్లెట్స్ చాలా బాగా పనిచేస్తాయి. రెగ్యులర్‌గా రాగుల మొలకల్ని తీసుకుంటే కొలెస్ట్రాల్ కంట్రోల్ అవుతుంది. ఎందుకంటే, ఇందులో అమైనో యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి లివర్ ఫ్యాట్‌ని తగ్గించి, గుండె ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి. అమైనో యాసిడ్స్ కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేయడంలో సాయపడతాయి. దీంతో గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

**జీర్ణక్రియకి మేలు..** ఎండాకాలంలో జీర్ణవ్యవస్థ మందగించి గ్యాస్, అసిడిటీ, కడుపునొప్పి వంటి సమస్యలు వస్తాయి. వేయించిన ఆహార పదార్థాలు, హెవీ ఫుడ్ తీసుకున్న తర్వాత గ్యాస్, అసిడిటీ, కడుపునొప్పి సమస్యలొస్తాయి. దీనికోసం మీరు బ్రేక్‌ఫాస్ట్‌లో మొలకెత్తిన మిల్లెట్స్ తీసుకుంటే జీర్ణవ్యవస్థ బలోపేతం అవుతుంది. దీని వల్ల జీర్ణ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. రాగి మొలకల్లో ఎక్కువ ఫైబర్ కంటెంట్ ఉంటుంది. ఇది జీర్ణక్రియని ప్రోత్సహించి జీర్ణ సమస్యల్ని దూరం చేస్తుంది.

**ఎలా వాడొచ్చు..** మీ డైట్‌లో మొలకెత్తిన రాగులని వాడడం చాలా ఈజీ. దీనిని సలాడ్స్, స్మూతీల్లా చేసుకోవచ్చు. బ్రేక్‌పాస్ట్‌లో యాడ్ చేయొచ్చు.

**గంజి..**

ఈ మొలకల్ని మీరు నీరు, పాలతో ఉడికించి పంచదార, చిటికెడు ఉప్పు కలిపి తీసుకోవచ్చు. మీకు ఇష్టమైతే పండ్లు, డ్రై ఫ్రూట్స్ యాడ్ చేయొచ్చు.

**మిల్లెట్స్ స్మూతీ..** పోషకాలు, రిఫ్రెష్ స్మూతీ కోసం మొలకెత్తిన రాగులని ఇష్టమైన పండ్లు, పెరుగు, కొద్దిగా తేనెతో కలిపి స్మూతీలా చేసుకుని తాగండి.

**సలాడ్ :** మొలకెత్తిన మిల్లెట్స్‌ని తాజా కూరగాయలు, ఆకుకూరలతో కలపి హెల్దీ సలాడ్‌లా తయారుచేసుకోవచ్చు.

**ఇడ్లీ దోశ :** వీటితో చక్కగా ఇడ్లీ, దోశల్లా తయారు చేసుకుని తినొచ్చు. దీని వల్ల మిల్లెట్స్‌లోని హెల్దీ బెనిఫిట్స్ అందుతాయి.

# ప్రమాణ స్వీకారానికి ముందే గుడివాడ లో మార్పు..

● తెచ్చే ప్రయత్నాన్ని ప్రారంభించిన వెనిగండ్ల రాము ● గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు.. కొనసాగుతున్న అభినందనల వెల్లువ ● రాముకు శుభాకాంక్షలు చెప్పేందుకు క్యూ కడుతున్న.. పార్టీ శ్రేణులు, ప్రజానీకం.. ● తనను కలిసిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో విడివిడిగా సమావేశమైన రాము..






**గుడివాడ,జూన్ 6 (వార్తాప్రభ) :** గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు అభినందనల వెల్లువ గురువారం కూడ కొనసాగింది. ఈ క్రమంలో రాముకు శుభాకాంక్షలు చెప్పేందుకు టీడీపీ, జనసేన మరియు బిజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు నియోజకవర్గ ప్రజానీకం క్యూ కడుతున్నారు. అలాగే వివిధ శాఖల అధికారులు రామును మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసారు. ఈ క్రమంలో ప్రమాణ స్వీకారానికి ముందే గుడివాడ లో మార్పు తెచ్చే ప్రయత్నాన్ని ప్రారంభించారు వెనగండ్ల రాము.. ఇందులో భాగంగా తన కార్యాలయంలో తనను కలిసిన అధికారులతో రాము విడివిడిగా సమావేశమయ్యారు. తొలుత మున్సిపల్ శానిటేషన్ అధికారులతో రాము సమావేశమయ్యారు. ముఖ్యంగా పట్టణంలో పారిశుద్ధ మెరుగుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఆర్యవైశ్య కళ్యాణ మందిర సమీపంలో రోడ్డు వెంబడి అశుభ్ర వాతావరణం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి రైతు బజార్ పరిసరాల పండ్ల వర్తకుల నుండి చెత్తను సేకరించాలని అధికారులను రాము కోరారు. పండ్ల వర్తక సంఘ నాయకులను పిలిపించి.. అధికారుల సమన్వయంతో పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని చెప్పారు. గుడివాడ పట్టణ వ్యాప్తంగా పరిసరాల పరిశుభ్రతలో, ప్రజలు కూడా భాగస్వామ్యులు కావాలని రాము విజ్ఞప్తి చేసారు. రాబోవు ఏడాదిలో గుడివాడ సుందరీకరణకు ప్రత్యేక రూపొందించామని ఈ సందర్భంగా రాము వెల్లడించారు. తదనంతరం ఇరిగేషన్.... డ్రైనేజీ శాఖల అధికారులతో సమావేశమైన రాము.. వ్యవసాయ సీజన్ సమీపిస్తున్న వేళ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ మరియు డ్రైనేజీ శాఖల అధికారులకు సూచనలు చేశారు. గుడివాడ నియోజక వర్గంలోని ప్రధాన డ్రైనేజీలు, కెనాల్స్, నీటి చానల్స్, పంట కాలువల వివరాలను మ్యాప్ ద్వారా రాముకు సవివరంగా అధికారులకు తెలియజేసారు. గత సీజన్ మాదిరి కాకుండా పంట కాలువలు.. డ్రైనేజీలలో నీటి ప్రవాహానికి ఉన్న అడ్డంకులు తొలగించాలని అధికారులకు రాము సూచించారు. ప్రస్తుత సీజన్ లో ఎట్టి పరిస్థితిలో రైతాంగానికి ఇబ్బందులు తలెత్తకుండా సాగినీరు అందే చర్యలు తీసుకోవాలని అధికారులకు రాము స్పష్టం చేసారు. ఈసందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడ అభివృద్ధికి నేను చేస్తున్న కృషిలో ప్రజలు, అధికారులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నాకు రాజకీయ కక్ష అంటే ఇష్టం లేదు.. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడమే ముఖ్యమన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం సాగునీటి ప్రాజెక్టులు.. ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించే ప్రాజెక్టులపై దృష్టి పెడతానన్నారు. గుడివాడలో రాబోవు ఐదేళ్లలో 25 ఏళ్ల ప్రగతి సాధించడమే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలలో రాము వెంట మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు తో పాటు పలువురు టిడిపి, జనసేన నాయకులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది..

● గుడివాడ, సుందరయ్య భవన్లో జరిగిన అవగాహన సమావేశంలో పలువురు వక్తలు..



**గుడివాడ,జూన్ 6 (వార్తాప్రభ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం గుడివాడ పట్టణం లోని సుందరయ్య భవన్లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మన భూమి మీద సుమారు 40 శాతం వరకు చెట్లు అధిక స్థాయిలో ఉన్నాయని వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని చెప్పడం జరిగింది. అలాగే కాలుష్యం బాగా పెరిగిపోతున్నందు వల్ల చెట్లను నాటి ఆయువు పోయాలి తద్వారా జీవన మనుగడకు, పశుసంవాదులకు ప్రాణాధారంగా నిలుస్తాయి. 1970లో 16వ పర్యావరణ ప్రపంచ దేశాల సమ్మిట్ (యుసిఎస్సి) లో ఒక ప్రణాళికని ఆమోదించడం జరిగింది. ఈ ప్రణాళిక ద్వారా భూమి మీద గాలి నీరు చెట్లు పరిరక్షించాలని అలాగే మొక్కలను పెంచాలని నిర్ణయించడం జరిగింది. ఫ్యాక్టరీలో నుంచి వచ్చేటువంటి విషవాయువులను, వ్యర్థాలను బయట వదలరాదని కొంతమంది వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ కార్యదర్శి ఆర్.సి.పి. రెడ్డి, తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్ సుబ్రమణ్యేశ్వరరావు, ఐద్వా కార్యదర్శి పి రజిని, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి సమీర్, సాహితీ స్రవంతి కన్వీనర్ ఎల్ సురేంద్ర, ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్ ఎంప్లాయ్ ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్ కెవి సుబ్బారావు, రూప, ఏ. వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, వీరభద్ర రావు, ఆంజనేయులు, మోహన్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కెనడా సంఘం (టిసిఏ), టొరంటో లో అంగరంగ వైభవంగా ధూమ్ ధామ్ వేడుకలు






**హైదరాబాద్,జూన్ 6 (వార్తాప్రభ) :** తెలంగాణ కెనడా అసోసియేషన్ (టిసిఏ) ఆధ్వర్యంలో గ్రేటర్ టోరంటో నగరంలోని తెలంగాణ వాసులు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలను ధూమ్ ధామ్ పేరుతో డాంటే అలిగేరి అకాడమీ, కిప్లింగ్ లో వైభవంగా జరుపుకున్నారు. ఈ సంబరాలలో 1800 కు పైగా తెలంగాణవాసులు పాల్గొన్నారు. ఈ సంబరాలు కమిటీ సంయుక్త కార్యదర్శి రాజేష్ ఏర్ర ప్రారంభించగా , స్వాతి మన్నెం, అమృత దీప్తి కర్రి, కవిత తిరునగరి, ప్రసన్న మేకల మరియు స్ఫూర్తి కొప్పు లు జ్యోతి ప్రజ్వలన చేయగా శ్రీ ఐక్య ఏర్ర గణేష వందనంతో ధూమ్ ధామ్ 2024 సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ అఫ్ తెలంగాణ కెనడా అసోసియేషన్ శ్రీనివాస్ మన్నెం, సంయుక్త కార్యదర్శి రాజేష్ ఏర్ర, ధర్మకర్తల మండలి చైర్మన్ నవీన్ ఆకుల మరియు వ్యవస్థాపక కమిటీ చైర్మన్ అతిక్ పాషా వేదిక పై పాల్గొన్నారు. ఈ సంబరాలను తెలంగాణ కెనడా అసోసియేషన్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ ఆధ్వర్యంలో బోర్డు అఫ్ ట్రస్టీ మరియు వ్యవస్థాపక సభ్యుల సహకారంతో విజయవంతముగా నిర్వహించారు. ప్రముఖ సినీ నటుడు, రచయిత మరియు దర్శకుడు తనికెళ్ళ భరణి తెలంగాణ ప్రాముఖ్యతని మరియు అభివృద్ధిని కొనియాడుతూ, తెలంగాణ కెనడా అసోసియేషన్ కమిటీ సభ్యులకు, కెనడాలో నివసించు తెలంగాణవాసులకు మరియు సంస్థ శ్రేయోభిలాషులకు వాట్సాప్ ఫోన్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ధూమ్ ధామ్ ఉత్సవాలను సాంస్కృతిక కార్యదర్శి స్ఫూర్తి కొప్పు సహకారంతో శ్రీరంజని కందూరి మరియు ప్రహళిక మ్యాకల లు నాలుగు గంటల పాటు వ్యాఖ్యాతలుగా ప్రేక్షకులను అలరించారు. ఈ సంబరాలలో కూచిపూడి నృత్యాలయం వారిచే ప్రదర్శించబడిన అదిగో అల్లదిగో, కృష్ణం వందే జగద్గురుం, గోవిందా అని కొలవరే, రామాయణ శబ్దం మరియు మరోవేదిక డాన్సింగ్ దియాస్ బోనాల జాతరకు ప్రేక్షకుల విశేష జనాదరణ లభించినది. అనంతరం అధ్యక్షులు శ్రీనివాస్ మన్నెం మాట్లాడుతూ టిసిఏ ఈవెంట్స్ స్పాన్సర్లకి, నిర్వహకులకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. టిసిఏ ఎన్నెన్నో సాంస్కృతిక కార్యక్రమాలు లోకల్ టాలెంట్ తో కలర్ ఫుల్ గా ఆర్గనైజ్ చెయ్యడం పలువురు ప్రశంసించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు టిసిఏ లోకల్ బిజినెస్ లని కూడా ప్రతి వేడుకల్లో ప్రోత్సహిస్తుంది. ఇందులో భాగంగా విభిన్నమైన విక్రేత స్టాల్స్ ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా టిసిఏ తెలంగాణ ప్రామాణికమ్మెన బిర్యాని వడ్డించటము సభికులకు ఆనందాన్ని కలుగ చేసింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక మండలి అధ్యక్షుడు శ్రీనివాస్ మన్నెం, ఉపాధ్యక్షుడు మనోజ్ రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి శ్రీమతి స్ఫూర్తి కొప్పు, సంయుక్త కార్యదర్శి రాజేష్ ఏర్ర, సంయుక్త సాంస్కృతిక కార్యదర్శి ప్రహళిక మ్యాకల, కోశాధికారి వేణుగోపాల్ ఏళ్ల, సంయుక్త కోశాధికారి రాహుల్ బాలనేని, డైరెక్టర్లు – శంకర్ భరద్వాజ పోపూరి, నాగేశ్వరరావు దలువాయి, ప్రణీత్ పాలడుగు, శ్రీరంజని కందూరి, భగీరథ దాస్ అర్గుల మరియు ప్రవీణ్ కుమార్ సామల, ధర్మకర్తల మండలి చైర్మన్ నవీన్ ఆకుల, బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ సభ్యులు – శ్రీమతి ప్రసన్న మేకల మరియు మురళీధర్ కందివనం, వ్యవస్థాపక కమిటీ చైర్మన్ అతిక్ పాషా, వ్యవస్థాపక సభ్యులు – కోటేశ్వర రావు చిత్తలూరి, హరి రావుల్, శ్రీనివాస తిరునగరి, దేవేందర్ రెడ్డి గుజ్జుల, అఖిలేష్ బెజ్జంకి, కలీముద్దీన్ మొహమ్మద్, రాజేశ్వర్ ఈథ, వేణుగోపాల్ రోకండ్ల, విజయ్ కుమార్ తిరుమలపురం, ప్రభాకర్ కంబాలపల్లి మరియు పలువురు సంస్థ శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. చివరగా అధ్యక్షులు శ్రీనివాస్ మన్నెం కృతజ్ఞతా వందన సమర్పణతో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు కెనడా టొరంటో లో ఘనంగా ముగించారు.

# 'మా' నుంచి నటి హేమను సస్పెండ్ చేస్తున్నాం: మంచు విష్ణు

వార్తాప్రభ సినిమా..

● పోలీసుల నివేదికలో హేమ డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ
● అందుకే హేమను సస్పెండ్ చేస్తున్నట్లు మంచు విష్ణు వెల్లడి
● క్లీన్ చిట్ వచ్చే వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని స్పష్టీకరణ




బెంగళూరు రేవ్ పార్టీ కేసులో అరెస్టైన సినీ నటి హేమను 'మా' సస్పెండ్ చేసింది. పోలీసుల నివేదికలో హేమ డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు తెలిపారు. హేమను సస్పెండ్ చేసే అంశంపై నిన్న సుదీర్ఘంగా చర్చించారు. ఈరోజు ఆమెను సస్పెండ్ చేస్తున్నట్లు విష్ణు ప్రకటించారు. ఈ మేరకు 'మా' సభ్యులకు సమాచారం అందించారు. డ్రగ్స్ కేసుపై వివరణ ఇవ్వాలని హేమకు నోటీసు ఇచ్చినా ఆమె స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. హేమకు పోలీసులు క్లీన్ చిట్ ఇచ్చే వరకు ఈ సస్పెన్షన్ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**హేమ ప్రాథమిక సభ్యత్వం రద్దు..** బెంగళూరు రేవ్ పార్టీలో హేమ పాల్గొన్నారని 'మా' సెక్రటరీ రఘుబాబు తెలిపారు. డ్రగ్ టెస్టులో పాజిటివ్ వచ్చిందన్నారు. అందుకే చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. మా అసోసియేషన్ నుంచి హేమ ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేసినట్లు చెప్పారు. విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ నుంచి తదుపరి నోటీసు వచ్చే వరకు సభ్యత్వాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

# కృతి శెట్టి కెరియర్ కి 'మనమే' హెల్ప్ అయ్యేనా?




తెలుగు తెరపైకి తారాజువ్వలా దూసుకొచ్చిన హీరోయిన్స్ జాబితాలో కృతి శెట్టి పేరు కూడా కనిపిస్తుంది. సాధారణంగా కొత్తగా వచ్చిన హీరోయిన్స్ కి ఫస్టు సినిమాతోనే హిట్ పడటం కష్టం. అందునా హ్యాట్రిక్ హిట్ పడటం మరింత అరుదు. అయితే ఈ రెండు విషయాలు కృతి శెట్టి విషయంలో చాలా తేలికగా జరిగిపోయాయి. తొలి సినిమాతోనే 100 కోట్లను కొల్లగొట్టిన రికార్డు ఆమె ఖాతాలో ఉంది. ఇక టాలీవుడ్ ను కొంతకాలం పాటు నాన్ స్టాప్ గా దున్నేస్తుందని అంతా అనుకున్నారు. కానీ ఆ తరువాత చేసిన మరో మూడు సినిమాలు ఆమెను అంతే స్పీడ్ తో వెనక్కి నెట్టేశాయి. వంసగా ఎదురైన పరాజయాలు, ఆ తరువాత రావలసిన ఆఫర్ల దూకుడును తగ్గించాయి. అలా కొంత గ్యాప్ తీసుకున్న కృతి శెట్టి, మళ్లీ 'మనమే' అనే సినిమాతో ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమవుతోంది. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో ఆమె శర్వానంద్ తో కలిసి నటించింది. రేపు థియేటర్లకు ఈ సినిమా రానుంది. ఫ్యామిలీ ఆడియన్స్ ను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఈ సినిమా, ఆమె కెరియర్ కి ఎంతవరకూ హెల్ప్ అవుతుందనేది చూడాలి.

# నిప్పురవ్వ' తరువాత బాలయ్యతో అందుకే చేయలేదు: విజయశాంతి




టాలీవుడ్ లో నిన్నటితరం హీరోయిన్ గా విజయశాంతి ఒక వెలుగు వెలిగారు. ఇక్కడి స్టార్ హీరోలందరి సరసన ఆమె నటించారు. ఒకానొక దశలో ఇక్కడి నెంబర్ వన్ హీరోయిన్ గా నిలిచారు. గ్లామర్ పరంగాను .. నటన పరంగాను ఆమె తనదైన ముద్ర వేశారు. చిరంజీవి .. బాలకృష్ణ సరసన కథానాయికగా ఆమె ఎక్కువ సినిమాలలో కనిపించారు. అలాంటి విజయశాంతి 'నిప్పురవ్వ' సినిమా తరువాత బాలకృష్ణతో కలిసి నటించలేదు. అందుకు కారణం ఇదేనంటూ, అనేక కథనాలు వినిపిస్తూ వచ్చాయి. ఆ విషయాన్ని గురించి ఒక ఇంటర్వ్యూలో విజయశాంతి మాట్లాడుతూ, "బాలకృష్ణగారితో 'నిప్పురవ్వ' తరువాత నటించకపోవడానికి వేరే కారణమంటూ ఏమీ లేదు. ఆ సమయంలో నేను వేరే సినిమాలతో బిజీగా ఉన్నాను" అని అన్నారు. " ఆ సమయంలోనే నేను లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు వరుసగా సైన్ చేయడం .. ఆ తరహా కథలే నాకు రావడం జరిగింది. దాదాపు నా సినిమాలు కూడా ఒక హీరో స్థాయి సినిమాలతో సమానంగా ఆడేవి. అప్పుడు నేను తీసుకున్న పారితోషికం కూడా ఎక్కువ. లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో హీరో ఇమేజ్ వస్తుందనీ .. యాక్షన్ సినిమాలు చేస్తాననీ .. అంత బిజీ అవుతానని నేనే అనుకోలేదు. అందువల్లనే ఇక ఇతర హీరోలతో చేయలేకపోయాను" అని చెప్పారు.

# బాల బాలికలకు మంచి అలవాట్లు కలిగి ఉండాలి

● వేసవి విజ్ఞాన శిబిరంలో ప్రసగించిన యార్లగడ్డ సరోజిని..



**గుడివాడ,జూన్ 6 (వార్తాప్రభ) :** వేసవి విజ్ఞాన శిబిరం లో భాగంగా కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక రాజేంద్రనగర్ లోని తృతీయశ్రేణి శాఖా గ్రంథాలయం నందు గురువారం బాల బాలికలను ఉద్దేశించి యార్లగడ్డ సరోజిని దేవి ప్రసంగించారు. సమాజంలో బాల బాలికలు ఎలా వుండాలి, తల్లిదండ్రులను మరియు గురువులను ఎలా గౌరవించాలి అని, మంచి అలవాట్లు కలిగి వుండాలనీ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహుకురాలు పి.శాంతి, గ్రంథాలయ సిబ్బంది మరియు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సీఎం ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ రవిచంద్ర..?

**అమరావతి,జూన్ 6 (వార్తాప్రభ) :** ఏపీ సీఎం ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి ముద్దాడ రవిచంద్రను నియమించే అవకాశముంది. సీఎం పేషీలో మరి కొందరు అధికారుల నియామకంపై కూడా కసరత్తు జరుగుతున్నట్టు సమాచారం. మరో వైపు రాష్ట్రంలోని సలహాదారులను తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 40 మంది సలహాదారులను తొలగిస్తూ సాధారణ పరిపాలనశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జూన్ 4వ తేదీ నుంచి తొలగింపు అమల్లోకి వస్తుందని పేర్కొంది. మంత్రుల పేషీల్లోని పీఎస్లు, ఓఎస్డీలను మాతృశాఖకు పంపుతూ సాధారణ పరిపాలనశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 11లోగా ఆయా మంత్రుల వ్యక్తిగత కార్యదర్శులు, ఓఎస్డీలను వారి మాతృశాఖల్లో రిపోర్టు చేయాలని ఆదేశించింది. ఈమేరకు జీఏడీ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఎమ్మెల్యేగా ఎన్నికైన వెనిగండ్ల రామును ఘనంగా సత్కరించిన ఏపీ ఎంపీఏ నాయకులు



**గుడివాడ,జూన్ 6 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందిన వెనిగండ్ల రామును స్థానిక ఏలూరు రోడ్ లోని టిడిపి (ప్రజా వేదిక) కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ ప్రొఫెషనల్ మీడియా అసోసియేషన్, గుడివాడ నియోజకవర్గ జర్నలిస్టులు శాలువాలతో మరియు పూదండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంపీఎ రాష్ట్ర కోశాధికారి మత్తి శ్రీకాంత్, గుడివాడ నియోజకవర్గం అధ్యక్షులు జి శ్యాంబాబు, జనరల్ సెక్రటరీ ఉల్లి సాంబశివ రావు, గౌరవ సలహాదారు దుక్కిపాటి వెంకట కృష్ణారావు, ఉపాధ్యక్షులు డి.ఆర్ బి ప్రసాద్, వంగపండు బ్రహ్మాజీ, పిళ్ళా శేఖర్ సీనియర్ జర్నలిస్ట్ లు తలశిల నాగేశ్వరరావు, బద్దె ప్రకాష్, వీర్ల శ్రీనివాస్ యాదవ్, గూడపాటి నరేష్, ప్రసాద్, వంశీ మరియు పలువురు జర్నలిస్ట్ లు నాయకులు పాల్గొన్నారు.

# వెనిగండ్ల విజయాన్ని స్వాగతిస్తూ.. కేక్ కట్ చేసిన 30వ వార్డు టీడీపీ నాయకులు



**గుడివాడ,జూన్ 6 (వార్తాప్రభ) :** స్థానిక ధనియాల పేట 30వ వార్డు లో గురువారం గుడివాడ తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన వెనిగండ్ల రాము కి 30వ వార్డు తరపున శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోర్జి సత్యనారాయణ. రాష్ట్ర పెరిక సాధికార సభ్యులు రామథేని వేణుబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు ముళ్ళపూడి రమేష్ చౌదరి, రెడ్డి షణ్ముఖం, వార్డు సభ్యులు టెక్కలి నాగరాజు, అమ్మి రెడ్డి శివయ్య, వీర్లంక సూరిబాబు, కృష్ణాజిల్లా పెరిక కన్వీనర్ చండిక హరిబాబు, ఆంజనేయులు, దుర్గారావు, వెంకటేశ్వరరావు, లావణ్య, శారద, లీల మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రణవానంద స్వామి వారి 55వ ఆరాధన మహోత్సవం



**గుడివాడ,జూన్ 6 (వార్తాప్రభ) :** గురువారం శ్రీ ప్రణవశ్రమంలో ప్రణవానంద స్వామి వారి 55వ ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో భాగంగా ప్రణవశ్రమం పీఠాధిపతి శ్రీ శ్రీ సైర్యానంద సరస్వతి స్వామీజీ వారి చేతుల మీదగా స్వామివారికి అభిషేకాలు అర్చన మొదలగు పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అనంతరం తీర్థప్రసాదాలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆశ్రమం భక్తులు ఆశ్రమ మేనేజరు రామథేని వేణుబాబు, చోడవరం శ్రీనివాస్, వీర్లంక సూరిబాబు, అమ్మిరెడ్డి శివయ్య, ఆశ్రమం పంతులు, కోట శ్రీనివాస్ శర్మ మరియు నల్లూరి శేషగిరిరావు తదితరులు పాల్గొనడం జరిగింది.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188